విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

బుధవారం 04 జూన్ 2025 | 8 పేజీలు

మోదీ ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం!!

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-మంగళగిరి : కేంద్రంలో నరేంద్ర మోదీ అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. గుంటూరు జిల్లా -మిగతా 2 లో ...

అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న చంద్రబాబు

- పేదలకు ఇచ్చిన హామీలను విస్మరించడం దుర్మార్గం
- ఏడాదైనా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు
- 22వ డివిజన్ 2వ మహాసభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ

విశాలాంధ్ర-విజయవాడ: ముఖ్యమంత్రి చంద్రబాబు అరచేతిలో వైకుంఠం చూపించి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ఆరోపించారు. నగరంలోని 22వ డివిజన్ 2వ మహాసభ పార్టీ నాయకులు బత్తుల బాపిరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కనిగిరి కొండలరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రజానాట్య మండలి నాయకులు ఆర్ పిచ్చయ్య, ఎస్‌కె నజీర్, ఎస్‌కె బాషా ఆలపించిన ఆలపించిన గీతాలు పలువురిని ఆలోచింపజేశాయి. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన కే రామకృష్ణ మాట్లాడుతూ సంపాద సృష్టించి అందరినీ ఆదుకుంటానని నమ్మబలికి అమరావతి రాజధాని నిర్మాణం కోసం చంద్రబాబు పెద్దఎత్తున అప్పులు చేస్తున్నాడని అన్నారు. ఎన్నికల -మిగతా 2 లో ...

సూపర్ సిక్స్ అమలు ఇంకెప్పుడు ..!

- ఇళ్ల స్థలాలు తక్షణమే కేటాయించాలి
- హామీలు అమలు చేయని ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను నిలదీయండి
- సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ వాగ్దానాలను ఇంకేప్పుడు అమలు చేస్తారని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షంగా పోరాడేందుకు ఇళ్ల స్థలాలు సాధనకై ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం విజయవాడలోని తాహశీల్దారు కార్యాలయం వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన ప్రజల నుంచి అర్జీల స్వీకరణ చేపట్టారు. పార్టీ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఎర్ర జెండాలు, ప్లకార్డులు చేత పట్టుకుని ఇవ్వాలి..ఇవ్వాలి..ఇళ్ల స్థలాలు... ఇంటి నిర్మాణం కోసం రూ 5లక్షలు కేటాయించాలి...అమలు చేయాలి -మిగతా 2 లో ...

గ్రామస్థాయి నుంచి సీపీఐని బలోపేతం చేద్దాం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-పెదనందిపాడు : గ్రామస్థాయి నుంచి సీపీఐను బలోపేతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ పిలుపుని చ్చారు. గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం ఉప్పలపాడు గ్రామ సీపీఐ శాఖ మహాసభ శాఖ కార్యదర్శి బ్రహ్మయ్య అధ్యక్షతన మంగళవారం రాత్రి జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జంగాల అజయ్ కుమార్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్రంలో నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చి పేద, బడుగు, బలహీన వర్గాల, కార్మిక, కర్షక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు. దేశ సంపదను తన మిత్రులైన అంబానీ గుజరాత్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని పేర్కొన్నారు. యువతకు రెండు కోట్ల ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తానని నిరుద్యోగ యువతను మోదీ మోసం చేశారని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కార్పొరేట్ పెట్టుబడిదారులకు దాసోహం అనేలా కార్మిక చట్టాలలో మార్పు చేయడానికి చూస్తుందని, వాటిని కార్మిక సంఘాలన్నీ మరో విప్లవాతకమైన పోరాటానికి సిద్ధమై ప్రతిఘటించాలని కోరారు. రైతులకు -మిగతా 2 లో ...

క్యాన్సర్‌కి పేద, గొప్ప బేధం లేదు

మొబైల్ వాహనం ప్రారంభోత్సవ సభలో ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర-కృత్తివెన్ను : క్యాన్సర్ వ్యాధికి పేద, గొప్ప భేదం లేదని ఎవరికైనా రావచ్చునని అందరూ పరీక్షలు చేయించుకుని జాగ్రత్తగా ఉండాలని బందరు ఎంపీ బాలశౌరి కోరారు. గ్రామంలోని క్యాన్సర్ వ్యాధి స్క్రీన్ పరీక్షలు నిర్వహించి మొబైల్ వ్యాన్ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, స్థానిక శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి అక్కా చెల్లెమ్మ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలని కోరారు. క్యాన్సర్ వ్యాధి పురుషుల కంటే స్త్రీలలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని ఆయన వివరించారు. ప్రతి మహిళ ఒక గంట సమయం కేటాయించి ఈ పరీక్షలను ఉచితంగా తమ గ్రామాల్లోని చేయించుకోవాలని కోరారు. ఈ వ్యాధి మొదటి దశలో గుర్తిస్తే ప్రమాద స్థాయి అతి తక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రపంచంలో అత్యధిక ధనవంతులు, వైద్యులు కూడా ఈ వ్యాధి బారినపడి పడ్డారని ఆయన ప్రజలకు వివరించారు. ఈ వ్యాధికి తరతమ భేదం లేదని అందరూ ఈ వ్యాధి పట్ల అవగాహనతో ఉండాలని -మిగతా 2 లో ...

కేంద్ర ప్రభుత్వ విధానాలను ఖండించాలి

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతివరప్రసాద్

(మొదటి పేజీ తరువాయి)

అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న చంద్రబాబు

సమయంలో పేదలకు ఇచ్చిన హామీలను మరచి ..డబ్బున్న పెద్దవారికి పెద్దపీట వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న సూపర్‌సిక్స్ వాగ్దానాలు అమలు చేయకుండా కాలయాన చేయడాన్ని సహించమని స్పష్టం చేశారు. పోలవరాన్ని, అమరావతి రెండు కళ్ళు అని చెప్పి బనగచర్ల ప్రాజెక్టు పేరును తీసుకురావడం, క్రొత్త విమానాశ్రయాలు, పెద్దపెత్తున భవనాలు కడతానని రాష్ట్రాన్ని చంద్రబాబు దివాలా తీయిస్తున్నాడని విమర్శించారు. అధికారంలోకి వస్తే పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు చేయకలేకోయావు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, నిరుద్యోగ భృతి ఇవ్వడంలేదని ప్రభుత్వం ఎటుపోతుంతో నాకు అర్థం కావడంలేదని అన్నారు. ఈ సభలో పార్టీ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శులు లంకా దుర్గారావు, నక్క వీరభద్రరావు, కెవి భాస్కరరావు, మూలి సాంబశివరావు, పాల్గొన్నారు.

22వ డివిజన్ నూతన కార్యవర్గం

మహాసభ అనంతరం 22వ డివిజన్ 9 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పార్టీ డివిజన్ కార్యదర్శిగా మూలి శ్రీమన్నారాయణ, సహాయ కార్యదర్శిగా గోగుల అజేయ్‌కుమార్ తదితర సభ్యులు ఉన్నారు.

వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం!!

మంగళగిరి మండలం చిన్నకాకాని గ్రామంలో సీపీఐ శాఖ మహసభ మంగళవారం సాయంత్రం జరిగింది. శాఖ మహాసభకు ముఖ్యఅతిథులను సీపీఐ సీనియర్ నాయకులు కటారి జేసుదాస్ ఆహ్వానించారు. సభకు సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ అధికారంలోకి వచ్చిన తర్వాత నల్లధనం మొత్తాన్ని తీసుకొస్తానని చెప్పి, నల్లధనాన్ని మొత్తం పెట్టుబడిదారీ వ్యవస్థకు తరలించిన ఘనుడు మోదీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు నెల 4, 5 తేదీలలో జిల్లా మహాసభలు గుంటూరులో జరగనున్నాయని, అలాగే రాష్ట్రంలోని 26 జిల్లాల్లో మహాసభలు పూర్తి అయిన తర్వాత ఆగస్టు 23, 24, 25, తేదీలలో ఒంగోలు నగరంలో రాష్ట్ర మహాసభలు జరగబోతున్నాయని, దేశంలోని అన్ని రాష్ట్రాల మహస భలు పూర్తి అయిన తర్వాత సెప్టెంబర్ నెలలో చండీఘర్‌లో జాతీయ మహాసభలు జరగబోతున్నాయని ఆయన వెల్లడించారు. మృతవీరులకు విప్లవ జోహార్లను అర్పించారు. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద జెండాను రామినేని శ్రీనివాసరావు ఆవిష్కరించారు. గ్రామ మాజీ సర్పంచ్, సీపీఐ సీనియర్ నాయకులు యార్లగడ్డ సుబ్బారావు విగ్రహానికి కటారి జోజి పూలమాలలు నివాళులర్పించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరపతయ్య, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సీపీఐ నాయకులు జె.శంకర్ రావు, ముద్రబోయిన శ్రీనివాసరావు, తోట వీరనారా యణ, ఇంటూరి సూర్యనారాయణ, యార్లగడ్డ అంకినీడు, కంకణాల వాసు, కుక్క మల్ల చిన్న సాంబయ్య, ఏలూరు సాంబయ్య, పడవల సత్యనారాయణ, కటారి భూష ణం, కొప్పుల రమేష్, పి.బాలస్వామి, కారుమంచి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుంచి సీపీఐని బలోపేతం చేద్దాం

గిటుబాటు ధరలు కల్పించకుండ రైతుల నడ్డి విరుస్తున్నారని ఆయన విమర్శించారు. రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. గత ఎన్నికల ముందు నరేంద్ర మోదీ రైతుల వద్దకు వచ్చి ధర్నా చేస్తుంటే రైతుల సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చి క్షమాపణలు చెప్పి తీరా ఎన్నికల్లో గెలిచిన తర్వాత రైతులను నట్టేట ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అన్ని రంగాలలో విఫలమైందని ఆయన మండిపడ్డారు. నరేంద్ర మోదీ నియంతృత్వ విధానాలను అవలంబిస్తున్నారని వారు అన్నారు. నియంతృత్వ విధానాలను ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు మాట్లాడుతూ... దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చులు పెడుతూ మత విద్వేషాలను రగిలిస్తుందని మండిపడ్డారు. కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లను అమలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని తెలిపారు. ముందుగా మృతవీరులకు సంతాపాన్ని తెలియజేశారు. పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. గ్రామ శాఖ కార్యదర్శిగా బ్రహ్మయ్యను ఎన్నుకోగా, 7 మంది గ్రామ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని జంగాల పేర్కొన్నారు. ఈ సభలో నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు సోమేపల్లి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌కి పేద, గొప్ప బేధం లేదు

అన్నారు. ఈ మొబైల్ వ్యాన్ లో క్యాన్సర్ వ్యాధికి సంబంధించి అత్యాధునిక వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మరికొన్ని సౌకర్యాలు త్వరలోనే కల్పిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సునీల్, మండల టిడిపి అధ్యక్షులు ఒడుగు తులసిరావు, స్థానిక జడ్పిటిసి సభ్యురాలు మైలా రత్నకుమారి, ఎంపీటీసీ సభ్యులు సాధనాల బాబ్జి, సూరగాని బ్రహ్మం, డీసీఎం చైర్మన్ బండి రామకృష్ణ, రాష్ట్ర మత్స్యకార సంఘం డైరెక్టర్ తిరుమలశెట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ అమలు ఇంకెప్పుడు ..!

సూపర్ సిక్స్ వాగ్దానాలు.... టిడ్కో ఇళ్లు వెంటనే కేటాయించాలి అంటూ పేదలు పెద్దపెత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి నాయకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విస్మరించి సొంత ఏజెండాతో పనిచేస్తున్నారని అన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి నిర్మాణం కోసం రూ 5లక్షలు పేదవాడికి తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.టిడ్కో ఇళ్ల కోసం పేదల వద్ద వేలాది రూపాయిలు కట్టించుకని ఇప్పటి వరకు ఇళ్లు పంపిణీ చేయకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. పేదవాడి రెక్కల కష్టంతో కట్టిన డబ్బులను ప్రభుత్వాలు జల్సా ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. ఓట్లు వేసిన వేయకపోయిన మండుటెండల్లో ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం కమ్యూనిస్టులు ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. నగరంలోని పశ్చిమ నియోగజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే గాలికివదిలేసి విదేశాల్లో, ఇతర ప్రాంతాల్లో పర్యటనలు చేస్తున్నారని పేర్కొన్నారు. కేవలం టూరిస్టు ఎమ్మెల్యేగా మారిపోయడని ఇలాంటి వ్యక్తులకు ఓట్లు వేసి గెలిపించుకున్నామని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దపెత్తున ఉద్యమం చేస్తామని ప్రకటించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు తమ పోరాటం ఆగదని, నిరసనలు, ధర్నాలు చేసి అవసరమైతే అరెస్టులు, జైళ్లకు వెళ్లడానికైనాసిద్ధమేనన్నారు పార్టీ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు, పవన్ ఇచ్చిన హామీలు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు అమలు చేయాలని గతంలో కలెక్టర్‌కు పెద్దపెత్తున అర్జీలు సమర్పించడం జరిగిందని ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేకపోడం దుర్మార్గమన్నారు. అనంతరం ప్రజల వద్ద సేకరించిన అర్జీలను కే రామకృష్ణ ఆధ్వర్యంలో మండల తాహాశీల్దారుకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర సహాయ కార్యదర్శులు లంకా దుర్గారావు, నక్క వీరభద్రరావు, బుట్టి రాయప్ప, మూలి సాంబశివరావు, కెవి భాస్కరరావు, తాడి పైడియ్య, పంచదర్ల దుర్గాంబ, కొట్టు రమణరావు, అప్పరబోతు రాము, బివి రమణబాబు, సంగుల పేరయ్య, కూనం వీరయ్య, కొడాలి ఆనందరావు, విజ్జాడ లక్ష్మీ, ఓర్సు భారతి, దోనేపూడి సూరిబాబు, కంచర్ల సాంబశివరరావు, దుగ్గిరాల సీతారామమ్మ తదితరులతో పాటు నగర పార్టీ నాయకులు ఇళ్లులేని నిరుపేదలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయలని కోరుతూ సీపీఐ పెనమలూరు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కారాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. యనమలకుదురు, పోరంకి, చోడవరం, తాడిగడప తదితర పోంతాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో అర్జీలతో పాల్గొన్నారు. చిన రామాలయం సెంటరు వద్ద నుండి కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం, అర్జీలు అందజేశారు. సి.పి.ఐ రాష్ట్ర నాయకులు పి. జమలయ్య మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలు ఏడాది గడుస్తున్నా అమలుకు నోచుకోలేదని అధికారంలోకి వస్తె పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు స్థలం అలాగే ఇళ్ల నిర్మాణానికి 5 లక్షలు ఇస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వారానికి ఒక సారి ఢిల్లీ వెళ్లి మోదీ కి నమస్కారం చెప్పడం తప్ప అభివృద్ధి ఏమాత్రం లేదని ఎద్దేవా చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరసింహారావు, మోతు కూరి అరుణ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు ను ప్రజలు నమ్మి మళ్ళీ గద్దె నెక్కించారని కానీ మొండి చెయ్యి చూపిస్తూ ఉన్నారని అన్నారు. పేదవారికి అండగా కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ శాఖా కార్యదర్శి వాటపల్లి ఇస్రాయేలు, వీరాబత్తిన బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ : జేసీ ఇలక్కియ

విశాలాంధ్ర-విజాయవాడ: దివ్యాంగులు, 65 ఏళ్లపైబడిన వృద్ధులు చౌక ధరల దుకాణాలకు రావొద్దని వారి ఇళ్లకే డీలర్లు వచ్చి సరుకులు అందజేస్తారని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. మంగళవారం విజయవాడలోని సీతారాంపురం ఎలివీ శాస్త్రి వీధిలోని 65 ఏళ్లు పైబడిన కార్డుదారుని ఇంటికే డీలరు వెళ్లి సరుకులు అందించే ప్రక్రియలో జేసీ ఇలక్కియ పాల్గొన్నారు. అనంతరం 225 నంబరు రేషన్ దుకాణాన్ని తనిఖీచేసి, సరుకుల పంపిణీ స్థితిగతులను పరిశీలించారు. సమాచారంతో కూడిన డిస్‌ప్లే బోర్డులను, క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ ఇచ్చేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. జేసీ వెంట సర్కిల్ - 2 ఏఎస్‌వో వి.శ్రీనివాసులు, సెంట్రల్ తహసీల్దార్ ఎం.వెంకటరామయ్య, ఆర్ఐలు భగీరథ, మణికంఠ, కృష్ణ, వీఆర్‌వోలు ఉన్నారు.

అన్నపూర్ణ, శకుంతల థియేటర్ ధ్వంసం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడలోని అన్నపూర్ణ, శకుంతల థియేటర్‌ను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈఘటన విజయవాడ గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి దాటిన తర్వాత ఇక జేసీబీని తీసుకొచ్చి ఆ థియేటర్‌ను ధ్వంసం చేశారు. థియేటర్ వద్ద సీసీ కెమెరాల కనెక్షన్లు, కరెంట్ లైన్ తీసివేసి, ఈదాడి చేశారని థియేటర్ యజమాని అడుసుమిల్లి శ్రీరామ్ అన్నారు. మే నెల 31వతేదీన అర్ధరాత్రి దాటిన తరువాత సుమారు ఒంటి గంట సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు థియేటర్‌లోకి ప్రవేశించి, తమ వెంట జేసీబీని కూడా తెచ్చుకున్నారన్నారు. థియేటర్‌లో నిద్రిస్తున్న సిబ్బందిని బెదిరించి వారి వద్ద నుంచి ఫోన్లు లాక్కొని వారిని బంధించారన్నారు. అనంతరం జేసీబీతో థియేటర్ మెట్లు, టిక్కెట్ కౌంటర్లు, క్యాంటిన్, ఆఫీస్ రూమ్, వాష్ రూమ్‌ను ధ్వంసం చేశారు. ఈ ఘటన పై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

రాష్ట్రంలో మోడల్‌గా ఎన్టీఆర్ కలెక్టరేట్

పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యమిద్దాం.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజలకు పారదర్శకమైన సేవలందించడంతో పాటు పరిపాలన, పచ్చదనం, పరిశుభ్రత వంటి విషయాలపై ప్రత్యేక దృష్టిపెట్టి ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌ను మోడల్ కలెక్టరేట్‌గా తీర్చిదిద్దడం లో అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేపట్టాల్సిన సంస్కరణలు, ప్రాంగణం అభివృద్ధి, పచ్చదనం పరిశుభ్రతపై మంగళవారం కలెక్టర్ అధికారులతో కలిసి ప్రాంగణాన్ని పరిశీలించారు. సాధ్యమైనంత వరకు ఆవరణలో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు నాటాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ప్లాస్టిక్ వాడకుండా చూడాలని, దీనికి సంబంధించి ప్రజలను చైతన్యవంతులను చేసేలా చర్యలు తీసువాలన్నారు. రానున్న రోజుల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ మిగిలిన జిల్లాలకు ఆదర్శవంతంగా ఉండేలా అభివృద్ధి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, ఏవో ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల్లో 42.14శాతం రేషన్ పంపిణీ

-విజయవాడలో రేషన్ షాపులను మంత్రి నాదెండ్ల ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-విజయవాడ: ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు 62 లక్షల 14 వేల కార్డుదారుల కుటుంబాలకు రేషన్ సరుకులను దాదాపు 42.14 శాతం మందికి మూడు రోజుల్లో సరుకులు అందజేసినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ విద్యాధరపురం సర్కిల్ లో షాప్ నెంబర్ 10, మరియు 15 చౌక దుకాణాలను మంత్రితో పాటు కమిషనర్ సౌరబ్ గౌర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తొలుత విజయవాడ విద్యాధరపురంలో వృద్ధ దంపతుల ఇంటికి వెళ్లిన మంత్రి స్వయంగా రేషన్ సరుకులు అందజేశారు. కొద్దిసేపు వృద్ధ దంపతులతో మాట్లాడారు. కొత్త రేషన్ విధానం అమలుపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా డీలర్లు ఇచ్చే బియ్యం నాణ్యతపై స్థానికుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు..అనంతరం విద్యాధరపురం చెరువు సెంటర్ నందున రెండు షాపులను మంత్రి తనిఖీ చేశారు. బయట డిస్ప్లే బోర్డు ఏర్పాటు. ఇంటర్నెట్ సౌకర్యం, సర్వర్ పనితీరును అడిగి తెలుసుకుని సరుకు నిల్వను పరిశీలించారు.

LOST OF PASSPORT

I, Kallam Lakshmi Lalitha, D/o. Siva Koti Reddy while I am traveling from my house to KL university in auto on 23-05-2025. I found that Original Passport (No:T7851519) bag was lost in the passage. A search around did not find it. So if anyone found the cover, they contact the following cell number.

Cell: 99373 23958

గుంతలు లేని నగరంగా ఉంచాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడను గుంతలు లేని నగరంగా తీర్చిదిద్దాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ మంగళవారం మహాత్మాగాంధీ రోడ్, లయోలా కాలేజీరోడ్, బెంజ్ సర్కిల్, వారధి పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. నగరంలోని గుంతలకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నప్పటికీ కొత్తగా ఏర్పడుతున్న స్పాట్ హోల్స్‌ను ఎప్పటికప్పుడు గుర్తించి, గుంతలు లేని నగరంగా నగరపాలక సంస్థను తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించి దీనిపై శ్రద్ధ వహించాలన్నారు. నగరంలోని డీసిల్టింగ్ పనులను పూర్తి స్థాయిలో నిర్వహించి వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, ఇంచార్జ్ సీఎంవోహెచ్ డా.గోపాల కృష్ణ నాయక్, పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఏసీపీ మోహన్‌బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించటంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ శాఖధికారులు, సచివాలయం సిబ్బందితో కమిషనర్ మంగళవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణాన్ని సంరక్షించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-అవనిగడ్డ: రేషన్ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కె.శ్రీనివాస్ తెలిపారు. ఎస్ఐకు సమాచారం మేరకు తన సిబ్బందితో అవనిగడ్డ పోలీస్‌స్టేషన్ ముందు తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న మోపిదేవి మండలం పెదకల్లేపల్లి గ్రామస్తుడు కుతాడ వెంకన్నకు చెందిన 2,500 కిలోలు, అవనిగడ్డ గ్రామస్తుడు కోసూరు రాజారావుకు చెందిన 2,000 కిలోలు రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి రౌడీ షీట్ ఓపెన్ చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

అగ్ని ప్రమాద బాధితులకు అండగా...

విశాలాంధ్ర-నందిగామ:- అగ్ని ప్రమాదంలో అన్ని పోగొట్టుకున్న కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. 6వ వార్డులోని తమ్మిశెట్టి ఎలమందయ్య ఇల్లు అగ్నికి ఆహుతైంది. తంగరాల సౌమ్య లాయర్ కరిముల్లా, మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి స్థానిక ఓటమినేతలతో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ లేకపోతే పట్టణంలోకి నో ఎంట్రీ : సీఐ

విశాలాంధ్ర-నందిగామ:- హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై నందిగామ పోలీసులు కొరడా ఝుళిపించారు. మంగళవారం నేషనల్ హైవే 65పై ఫ్లై ఓవర్ వద్ద రోడ్డుపై ప్రయాణిస్తున్న బైక్‌లను ఆపి హెల్మెట్ వాడకం గురించి అవగాహన కల్పించారు. స్థానిక మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పూర్ణిమతో కలిసి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వైవిఎల్ నాయుడు వాహనదారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, ఏఎస్ఐ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

అలీ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-నందిగామ : నందిగామ పట్టణం కొత్త బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమినేతలతో కలిసి లియకాత్ అలీ మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

చినముత్తేవిలో కిశోరి వికాసం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని నిడుమోలు సెక్టార్ పరిధిలోని చిన ముత్తేవి అంగన్వాడి కేంద్రంలో మంగళవారం కిషోరి వికాసంపై అవగాహన తరగతులను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సూపర్వైజర్ అబ్దుల్ సలీమున్నీసా మాట్లాడుతూ కౌమార బాలికలురుతుక్రమం సమయంలో తీసుకోవలసిన వ్యక్తిగత పరిశుభ్రత, పరికరాల పరిశుభ్రత పై వివరించారు.

'కళాకారుల ఐక్య వేదిక'ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): కళలు బతకాలి అంటే కళాకారుడు బ్రతకాలి అందుకు కళాకారులంతా ఒక్కటి అవ్వాలని లక్ష్యంతో ఒక వేదిక కావాలని జూలైలో కళాకారుల ఐక్యవేదిక సమావేశం నగరంలో నిర్వహిస్తున్నామని దీనిలో ప్రతి కళాకారుడు కలిసి రావాలని ఇంద్రధనుస్సు సకల కళాకారుల వేదిక వ్యవస్థాపకులు గర్రె శివరమేష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో కళాకారుల ఐక్యవేధక సభ పోస్టర్‌ను ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు చావా రవి,కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు,ఇతర కళాకారుల చేతుల మీదుగా అవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో ఘంటశాల కల్చరల్ వ్యవస్థాపకులు సినీ డైరెక్టర్ ఎస్.కె హుస్సేన్ మాట్లాడుతూ జులై నెలలో విజయవాడ వన్ టౌన్ లో ఇంద్రధనుస్సు సకల కళాకారుల ఐక్యవేదిక పై రాష్ట్ర వ్యాప్తంగా కళాకారుల అందరూ ఒక చోట కలిసి సమావేశం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు.సమావేశం అనంతరం కళకు కలం తోడు అనే నినాదానికి మద్దతుగా ఉంటుందని ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.కే అమరావతి ఎంటర్టైనర్స్ అధినేత రోహిణి కాంత్ (చిన్ని),విజయవాడ జనసేన పార్టీ 47వ డివిజన్ అధ్యక్షులు సినీ నటులు వేంపల్లి గౌరీ శంకర్,మెగా మూవీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.ఎస్ నాయుడు,మూవీ డైరెక్టర్ శివ,నక్షత్ర కళావేదిక అధ్యక్షులు వరపర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి కృషి : ఎంపీ

విశాలాంధ్ర-పెడన : హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తో కలిసి కృషి చేస్తున్నామని ఎంపీ వల్లభనేని బాల సౌరి అన్నారు. ఈ మేరకు పట్టణంలో ఉన్న హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన నూతన కమిటీ బీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ లను తోటముల ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు ఊటుకూరి శివప్రసాద్, అధ్యక్షుడు బొడ్డు దీక్షనందుడు, ఉపాధ్యక్షులు బళ్ళ. ప్రసాద్, కార్యదర్శి వాసా. సాంబశివరావు, కోశాధికారి వూటుకూరి ప్రసాదరావు, కమ్మగంటి వెంకటేశ్వరరావు, పృధ్వి వినోద్, తమ్మా. భీమయ్య, ఉట్ల. మహాదేవ మూర్తి, ఉట్ల. వాసుదేవరావు పాల్గొన్నారు.

కొణిజర్లలో సీసీ కెమేరాలకు రూ.80 వేలు

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలములో నేరాల నియంత్రణలో భాగముగా, నేరాలకు పాల్పడు వ్యక్తులపై నిఘా ఉంచడానికి గంపలగూడెం మండలములో ఉన్న అన్ని గ్రామాల్లో సీసీకెమెరాల ఏర్పాటు పై గంపలగూడెం పోలీస్ వారు చేపట్టిన కార్యక్రమములో భాగముగా మంగళవారం నాడు గంపలగూడెం మండలము, కొనిజెర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కొనిజెర్లలో గ్రామములో సీసీ కెమెరాల ఏర్పాటుకు తమ వంతు బాధ్యతగా 80,000 రూపాయలు చెక్కు ను గంపలగూడెం సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీను కు అందజేశారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కంచికచర్ల : మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. పట్టణంలో ఇస్లామియాదారుల్ ఉలూమ్ అరబ్బీ మదర్సా, ఖాతమున్ మసీదును మైనారిటీ మత పెద్దలు, మైనారిటీ సోదర సోదరీమణులు, కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్యని సన్మానించారు.

సాగులో సాంకేతిక పరిజ్ఞానం అవసరం : ఎమ్మెల్యే వర్ల

విశాలాంధ్ర-పమిడిముక్కల: దేశంలో రైతులకు వ్యవసాయ రంగంపై సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వం అందిస్తున్న వివరాలు అవసరమని, శాస్త్రవేత్తలే రైతుల దగ్గరికొచ్చి 'వికసిత కృషి సంకల్ప అభియాన్' నిర్వహించటం అభినందనీయమని ఎమ్మెల్యే వర్ల కుమారరాజా అన్నారు. మంగళవారం తాడంకిలో ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం -ఘంటసాల వారి ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పంట పండిస్తున్నా గిట్టుబాటు ధర లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడిఎ జ్యోతి రమణ పద్మజ గణేష్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

విశాలాంధ్ర- కంచికచర్ల: క్రీడలు శారీరక ధృఢత్వానికి మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదం చేస్తాయని కంచికచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు అన్నారు. కంచికచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో క్రికెట్ టోర్నీను మంగళవారం ఆయన ప్రారంభించారు. కోగంటి కొలది సేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను అభిమానులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్తా రత్నం, గుర్రం రామకృష్ణ, తాడపనేని లక్ష్మణరావు, గుత్తా ఓంకార్, రమేష్, జానీ, రొంపిచర్ల శ్యాము, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలు

2వ మహాసభలో సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: కార్మికులకు రాజ్యాంగ కల్పించిన హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు మండిపడ్డారు. మంగళవారం సైకిల్ రిక్షా, ఆటో బాడీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ 2వ మహాసభ నగరంలోని దాసరిభవన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక దోపిడి వ్యతిరేక విధానాలపై కార్మికులంతా సంఘటిత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, ఏఐటీయుసీ నగర అధ్యక్షుడు మూలి సాంబశివరావు తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక..

సైకిల్ రిక్షా, ఆటో బాడీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీలో యూనియన్ కార్యదర్శి మన్నెల సుబ్బయ్య, సహాయ కార్యదర్శి యం హరిబాబు, సభ్యులు ఎస్కె బుజ్జి, జి రామారావు, టి శ్రీను నూతన నాయకులుగా ఎన్నుకున్నారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర, విస్సన్నపేట : కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద పేదలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ఎం.త్యాగరాజు మాట్లాడుతూ, గత ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి గ్రామాల్లో మూడు సెంట్ల ఇళ్ల స్థలం, ఇల్లు నిర్మించుకు నేందుకు రూ.5లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చా రన్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా, నేటి వరకు ఈ దిశగా చర్యలు చేపట్టిన దాఖలాలు లేవని విమర్శించారు. వెంటనే అర్హత ఉన్న పేదలందరికి నివేశ స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంత రం పేదల నుంచి సేకరించిన అర్జీలను తహశీల్దారు కె.లక్ష్మీకళ్యాణికి అందజేశారు. సుమారు వంద మంది పాల్గొన్న ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు సిపిఐ మం డల సహాయ కార్యదర్శి జె.దానయ్య, నాయకులు పితాని నాగేశ్వరరావు, ఎన్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో...

తిరువూరు పట్టణంలో మంగళవారం సీపీఐ ఆధ్వ ర్యంలో పేదలకు ఇళ్ల స్థలాల మంజూరు చేయాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ అధ్యక్షతన ఇళ్లస్థలాల మంజూరు చేయాలని నిరసన ధర్నా చేశారు. ఈ ధర్నాలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు, సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కె నాగుల్‌మీరా, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి షేక్. సుభాని, మండల కార్యదర్శి నృసింహాద్రి వనమాలి హాజరయ్యారు. తూము కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలమైం దని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా, తిరువూరు పట్టణ కార్యదర్శి ఉదయ్ మాట్లా డుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినా ఒక సంక్షేమ పథకం కూడా ఇప్పటివరకు పేద ప్రజలకు అమలు చేయలేదని అన్నారు. ఈ ధర్నా అనంతరం తహశీల్దార్‌కి ఇళ్లస్థలాల వినతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో పల్లపు మురళి, మాదాసు ప్రసాద్, శివ ఎస్కె మస్తాన్ సత్యం గురుబ్రహ్మం, యాకూబ్ , మేడేపల్లి నరసింహారావు, తోట పిచ్చయ్య, పెద్ద సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

నాగేశ్వరరావుకు సీపీఐ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఇటీవల విశాలాంధ్ర జర్నలిస్టు నాగేశ్వరరావుకి గుండె సమస్యతో గుండెకు శస్త్రచికిత్స చేయిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో మంగళవారం సీపీఐ నాయకులు నాగేశ్వరావుని పరామర్శించారు. రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్, జిల్లా కార్యదర్శి నార్ల వెంకటే శ్వరరావు, సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేంద్రనాథ్ బెనర్జీ, మున్నంగి నరసింహారావు, పేరుశెట్టి ఉమాకాంత్, లింగం ఫిలిప్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఆహార విధానంపై శిక్షణ

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విద్యాలయాల్లో సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మధ్యాహ్నభోజన పథకం అమలులో ఆహార విధానంపై మంగళవారం ఏజెంట్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమాన్ని విస్సన్నపేట ఎమ్మీవో సుధాకర్ ప్రారం భించగా, టాటా ట్రస్టు జిల్లా ప్రతినిధి పి.ఎ. రీసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించారు. నాణ్యమైన ఆహారం తయారీ, పంపిణీపై ఈ కార్యక్రమం కొనసాగింది. పాఠశాల హెచ్ఎం ఆర్.శోభారాణి, పలువురు మధ్యాహ్నభోజనం ఏజెంట్లు పాల్గొన్నారు.

రైల్వే డివిజన్‌కు ఐఎస్ఓ సర్టిఫికేట్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : భారతీయ రైల్వేలలో విజయవాడ డివిజన్‌కు ప్రప్రథంగా ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్ విభాగానికి ప్రతిష్ఠాత్మక ఐఎస్ఓ 9001: 2015 సర్టిఫికేషన్ లభించింది.భారతీయ రైల్వేలలో ఇది విజయవాడ డివిజన్ ఒక మైలురాయి నిలిచిపోనుంది. విజయవాడ డివిజన్‌లోని ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్ (టిఆర్‌డి) విభాగానికి ఐఎస్ఓ 9001:2015 క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్ లభించిందని డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) నరేంద్ర ఎ పాటిల్ గర్వంగా ప్రకటించారు. డిఆర్ఎం మాట్లాడుతూ, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (సీనియర్ డిఇఇ/టిఆర్‌డి/బిజెడ్ఎ) సిహెచ్. దినేష్ రెడ్డి,ట్రాక్షన్ డిస్ట్రిబ్యూ షన్ డిపార్ట్‌మెంట్ మొత్తం బృందానికి వారి ఆదర్శప్రాయమైన అంకితభావం ,సేవా ప్రమాణాలను పెంచడంలో నిరంతర కృషికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "ఈ సర్టిఫికేషన్ కేవలం గుర్తింపు మాత్రమే కాదు- డివిజన్ అంతటా నిరంతరాయంగా ప్రయాణికుల సేవల కోసం అత్యున్నత నాణ్యత, భద్రతా ప్రమాణాలను నిర్వహించడం బాధ్యత అన్నారు.

ఇంటర్ బోర్డ్‌కి బదిలీ అయిన ప్రిన్సిపాల్ ప్రసాదశాస్త్రి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేవీఎవిఎస్ ప్రసాదశాస్త్రి ఇంటర్ బోర్డులో జాయింట్ సెక్రటరీ (అకౌంట్స్)గా బదిలీ అయ్యారు. ఆయన 2023వ సంవత్సరం డిసెంబర్ 15న ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన పరీక్షల సమయంలో ఇంటర్మీడియట్ బోర్డులోఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ వింగ్ లో ఆన్ డ్యూటీ పై విధులు నిర్వహించారు. జూనియర్ కళాశాలలు పునః ప్రారంభం నాటికి ఇంటర్మీడియట్ బోర్డు లో సంయుక్త కార్యదర్శి (అకౌంట్స్)గా బదిలీ అయ్యారు. ఈయన సమయంలో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి తిరిగిగుర్తింపు సాధించింది.

క్షేత్రయ్య ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గా సత్యనారాయణ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులుగా దుండిసత్యనా రాయణ పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన తణుకుచిట్టూరిఇందిరయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కామర్స్ లెక్చరర్ గా కొనసాగుతూ పదోన్నతి పై మొవ్వ జూనియర్.కళాశాలకు బదిలీ అయ్యారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది స్వాగతం పలికి అభినందించారు.

వెన్ను పోటు దినం కాదు...జగన్‌కి గుండె పోటు దినం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్)

: గత ఏడాది జరిగిన ఎన్నికల్లో ప్రజలు జగన్ సైకో పాలనను ఇంటికి సాగనంపి చిత్తు చిత్తుగా ఓడించి వైసిపి పార్టీ ని 11 సీట్లకు పరిమితం చేసిన సిగ్గురాలేదని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్ధిక్ తెలిపారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు ఒరగబెట్టింది శూన్యం అని ఏటా జాబు క్యాలెండర్ ఇస్తామని, ఏటా 6500 పోలీస్ ఉద్యోగాలు భర్తీ చేస్తాం,మెగా డీఎస్సీ ఇస్తాం అని దగా చేశారన్నారు,రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొని రాకుండా ప్రశాంత్ కిషోర్ మహిళా ఉద్యోగులను పెట్టుబడిదారులుగా షో చేశారే కానీ ఒక్క ప్రైవేట్ ఉద్యోగం కూడా కల్పించలేక విఫలం చెందారన్నారు. ఈ సమావేశంలో నిరుద్యోగ జెఎసి నాయకులు అల్లొన్నారు.

రేషన్ దుకాణాలు తహశీల్దార్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కంచికచర్ల: వృద్ధులు దివ్యాంగులకు రేషన్ సరుకు లను ఇంటి వద్దనే పంపిణీ చేయాలని తహసిల్దార్ వేమూరి మానస రేషన్ దుకాణదారులకు సూచించారు. కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో రేషన్ దుకాణాలను ఆమె మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రేషన్ దుకాణ దారులకు పలు సూచనలు చేశారు. తూనికలు కొలతలలో తేడా లేకుండా చూడాలని, నిర్ణీత వేళల్లో రేషన్ దుకాణాలు తెరిచి ఉంచాలని, సరుకులు సక్రమంగా కార్డుదారులకు పంపిణీ చేయాలని కోరారు.

వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్

విశాలాంధ్ర-ఉయ్యూరు : రాష్ట్రప్రభుత్వ ఆదేశాల ప్రకారము 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారులకు మరియు వికలాంగులకు వారి ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే కార్యక్రమం విజయవంతంగా జరుగిందని తాసిల్దార్ సురేష్ కుమార్ తెలిపారు. మండలంలో ఈ కార్యక్రమాన్ని కడవకొల్లు, కాటూరు గ్రామంలో మంగళవారం ఆయన స్వయంగా పరిశీలించారు. కార్డుదారులకు వారి ఇంటి వద్ద బియ్యము పంచదార అందించారు.

జగన్ బాధితులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): గత ఎన్నికల సమయంలో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి పై విజయవాడ సింగ్‌నగర్‌లో జరిగిన రాయి దాడి కానే కాదని, అది కేవలం రాజకీయ లబ్ది కోసం అల్లిన కుట్ర అని రిటైర్డ్ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం సింగ్‌నగర్‌లోని సతీష్‌ను అతని కుటుంబాన్ని ఆయన పరా మర్శించారు. ఈఘటను అడ్డం పెట్టుకుని, అమాయకుడైన వడ్డెర కులానికి చెందిన సతీష్ అనే యువకుడి జీవితాన్ని, అతని కుటుంబాన్ని జగన్మోహన్‌రెడ్డి నాశనం చేశారన్నారు. 45 రోజులు జైలు జీవితం గడిపారన్నారు. ఈ రోజుల కూడా కేసులో పురోగతి లేదని, ఆ కుటుంబానికి రూ.2లక్షలు ఇస్తామని చెప్పి మభ్యపెట్టారన్నారు. సతీష్‌పై థర్డ్ డిగ్రీ చిత్రహింసల గురించి వింటే గుండె తరుక్కుపోయిందన్నారు. ఆ యువకుడు ఇప్పటికి కూడా చేత్తో అన్నం కూడా తినలేని పరిస్థితి ఉందన్నారు. ఇంతటి ఘోరానికి పాల్పడిన పోలీసు అధికారులపై ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలే దన్నారు. ఈఘటనలో అమాయకులను బలిపశులను చేసిన బాధ్యులైన పోలీసు అధికారులపై ప్రస్తుత ప్రభుత్వం, డీజీపీ, పోలీస్ కమిషనర్ తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అక్రమ కేసును వెంటనే మూసివేయాలన్నారు. బెయిల్ బాండ్లను రద్దు చేసి, వారు చెల్లించిన డబ్బులను తిరిగి ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వం బాధితులకు తగిన నష్టపరిహారం కల్పించాలని కోరారు.

గిరిజనాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో అన్ని గిరిజన తెగలు సమగ్రాభివృద్ధి చెందటానికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవటం వలన గిరిజనులు సంతోషంగా ఉన్నారని ఇందుకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయటమే అని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహర ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ గిరిజన ఆత్మీయ సదస్సు మంగళవారం గాంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాయపూడి వేణుకు ఏఎంసి చైర్మన్ పరామర్శ

విశాలాంధ్ర-అవనిగడ్డ: జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు సోమవారం ఘంటసాల ఏఎంసి చైర్మన్ తోట కనకదుర్గ ర్యాలీ బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం అస్వస్థకు గురై అవనిగడ్డ కోడూరు రోడ్ లోని ఎస్వీఎస్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు విషయం తెలుసుకున్న ఘంటసాల మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట కనకదుర్గ రాజశేఖర్ చల్లపల్లి పట్టణ జనసేన అధ్యక్షులు వీరబాబు ఐటి కోఆర్డినేటర్ నందగోపాల్ అవనిగడ్డ జనసేనసీనియర్ నాయకులు చెన్నగిరి సత్యనారాయణ అవనిగడ్డ జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాజనాల వీరబాబు టిడిపి నాయకులు న్యాయవాది కర్ర సుధాకర్ లతో పాటు పలువురు టిడిపి జనసేన నేతలు మంగళవారం ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని పరామర్శించారు.

కాపు యువజన కన్వీనర్‌గా మనోజ్

విశాలాంధ్ర- పెదకాకాని : గుంటూరు జిల్లా కాపు యువజన కన్వీనర్‌గా తిరుమలశెట్టి మనోజ్ కుమార్ నియమితులైనట్టు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాసరావు నాయుడు తనకు నియామక పత్రాన్ని అందజేశారని తెలియజేశారు. గ్రామ మండల స్థాయిలలో కాపుల బలోపేతానికి, ఆర్థిక పరిపుష్టికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

మలేరియా వ్యతిరేక ర్యాలీ

విశాలాంధ్ర-తుళ్లూరు : మండల కేంద్రమైన తుళ్లూరులో మంగళవారం మలేరియా వ్యతిరేక ర్యాలీ జరిగింది. జాతీయ మలేరియా మాసోత్సవాలను పురస్కరించుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, ఆశాలు, ఏఎన్ఎంలు ర్యాలీలో పాల్గొన్నారు. వైద్యాధికారి టి.శివ పార్వతి మాట్లాడుతూ మలేరియా రహిత సమాజం కోసం జరిగే కృషిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని చెప్పారు. సీహెచ్ఓలు వెంకటరమణ, ఎంఎస్ఎం రాణి, సూపర్‌వైజర్లు సుధాకర్, డీఎస్ రెడ్డి, కె.నరసింహారావు, హెల్త్ అసిస్టెంట్లు ఎస్‌కె కరీమ్, సుధాకర్ పాల్గొన్నారు.

బాలబాలికలకు అన్నదానం, నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : పెనుమాక మాజీ సర్పంచ్ కళ్ళం పానకాల రెడ్డి 4వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చినకాకాని ఫైన్ ఆనంద శరణాలయంలో బాలబాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ పానకాల రెడ్డి పెనుమాక గ్రామాభివృద్ధికి చేసిన సేవలను కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు శివ సాంబి రెడ్డి, టీడీపీ నాయకులు కొమ్మారెడ్డి కిరణ్, భీమవరపు సురేంద్ర రెడ్డి, కళ్ళం చేతన్ రెడ్డి, ఉయ్యూరు శ్రీను బాబు, బొబ్బా రవి తేజ, కళ్ళం శ్రీనివాసరెడ్డి, అక్బర్, ప్రదీప్, చంద్, శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తాడేపల్లి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు బుధవారం జరగనున్న వెన్నుపోటు దినం సందర్భంగా మంగళవారం వెన్ను పోటు వాల్ పోస్టర్ ని రాష్ట్ర ఎస్సీ విభాగ అధ్యక్షులు: మాజీ ఎమ్మెల్యే టీ.జే.ఆర్. సుధాకర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, బీసీ, మైనార్టీ, సోదరులు సోదరీమణులు వెన్ను పోటు దినం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూదాల శీను, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుకోటి శ్రీనివాస మధు, బోడా ప్రేమ్ కుమార్, బి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జగనే అసలైన వెన్నుపోటుదారుడు: దేగల



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జగన్ రెడ్డి చేసిన కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్ళించడానికే వెన్నుపోటు ధర్నాల డ్రామా ఆడుతున్నారని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ ఆరోపించారు. మంగళవారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి గతంలో అధికారంలో ఉన్న సమయంలో తొలి ఏడాదిలో 10 శాతం హామీలను కూడా అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలను అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అని, కాంగ్రెస్‌ని అడ్డం పెట్టుకొని రూ. లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించాడు జగన్ రెడ్డి అన్నారు. శివ కుమార్ స్థాపించిన వైకాపాని కబ్జా చేసి ఆయనకు వెన్ను పోటు పొడిచారని, బాబాయ్‌ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ, రక్త సంబంధానికి వెన్ను పోటు పొడిచిన వ్యక్తి జగన్ అని అన్నా రు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడన్నారు. మద్య పాన నిషేధంపై మాట తప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికే వెన్ను పోటు పొడిచాడని, మెగా డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్ను పోటు పొడిచాడన్నారు. అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదలను, కార్మికులను వెన్నుపోటు పొడిచాడని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడన్నారు. సంక్షేమం-అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడన్నారు. అసలైన వెన్నుపోటుదారుడు జగనే అని, వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు.

సేవా భావంతో ముందుకెళ్లాలి: రాజకుమారి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకెళ్లాలని ప్రముఖ గైనకాలజిస్ట్, అహల్యా ట్రస్ట్ డైరెక్టర్, టీడీపీ మహిళా నాయకురాలు డాక్టర్ ఎస్.రాజకుమారి అన్నారు. వేసవి ముగుస్తున్న సందర్భంగా స్థానిక పట్టాభిపురంలో ఉన్న 'మాతృశ్రీ పిల్లల ఆశ్రమం'లోని చిన్నారులకు మంగళవారం మామిడి పండ్లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీ-4 పథకాన్ని ముందుకు తీసుకెళ్తా.. ఆరోగ్యమైన ఆంధ్రప్రదేశ్‌ని తయారు చేస్తే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించొచ్చని అన్నారు. ఆ దిశగా రానున్న కాలంలో ఆరోగ్యంపై మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. పిల్లలు వ్యాయామం, యోగ, ఆహార నియమాలు పాటించాలని, వాటి ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. సెల్ ఫోన్స్, కూల్‌డ్రింక్స్ మరీ ముఖ్యంగా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. తొలుత పిల్లలకు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు-వాళ్ళ ఆరోగ్య పరిస్థితి గురించి వివరించారు.

డీజీపీని కలిసిన తిరుమలశెట్టి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్తి స్థాయి డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తాను జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు మంగళవారం కలిశారు. ఆత్మకూరు పరిధి సర్వీస్ రోడ్డు వెంబడి గల కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మొహమాటం అనిల్ బాబు, సోమరాజు సాంబశివరావు, మక్కే మస్తాన్ రావు, రామాంజనేయులు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీఈఏ సమావేశాలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఈ నెల 5న ఎస్ఎస్ కన్వెన్షన్ బందర్ రోడ్ విజయవాడలో జరుగనున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశమునకు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అందరూ హాజరుకావాలని దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు అందె బాలచంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి టి.మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుంటూరు పూర్ణ ప్రసాద్ కోరారు. జిల్లా ఐక్యవేదిక చైర్మన్ సయ్యద్ చాంద్ భాషా మౌఖిక ఆదేశాల ప్రకారం మంగళవారం కొల్లిపర తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ, రిజిస్ట్రేషన్ సిబ్బందిని కలసి సమావేశమునకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ మీరావలి, నూకవరపు శ్రీలక్ష్మీ కుమారి, ఎం.ఆదినారాయణరెడ్డి, రాజేష్, ప్రతాపరెడ్డి, వంశీకృష్ణ, శ్రీనివాసరావు, ఎం.శ్రీలక్ష్మీ కుమారి, భాస్కర్, సుష్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పినాకిని ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరు మీదుగా నడపాలి

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : పినాకిని ఎక్స్‌ప్రెస్ విజయవాడ నుంచి గుంటూరు మీదుగా తెనాలి వెళ్లటం వలన అనేకమంది ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని పలువురు గుంటూరు వాసులు ఎమ్మెల్యే గల్లా మాధవిని ఆమె కార్యాలయంలో మంగళవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గుంటూరు నుంచి తెనాలి వెళ్ళుటకు తెల్లవా రుజామున వృద్ధులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, పినాకిని ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరు మీదుగా నడుపట వలన ప్రజలకు, ఉద్యోగస్తులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సహకా రంతో ప్రతిపాదనను కేంద్ర రైల్వే శాఖకు పంపి తనవం తుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేసినట్లు వారు తెలి పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పార్థసారథి జంగాలపల్లి, వేణు(డీఎస్ఆర్), వజ్జా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు, బాలింతలకు 'కిల్కారి' సేవలు

విశాలాంధ్ర-తుళ్లూరు : గర్భిణీలు, బాలింతలు, శిశువుల సేవలకు 'కిల్కారి' సేవలు అందుబాటులోకి వచ్చాయని కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ రాజు చెప్పారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిల్కారి ప్రోగ్రాంపై శిక్షణ ఇచ్చారు. కిల్కారి కాల్ సర్వీస్‌పై ఆశాలు, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాంను గర్భిణీ, బాలింతల ప్రయోజనం కోసం ప్రవేశపెట్టిందని చెప్పారు. కిల్కారి కాల్ ద్వారా తల్లిబిడ్డల ఆరోగ్య సమాచారం అందిస్తారన్నారు. కిల్కారి కాల్స్ గర్భిణీ 4వ నెల మొదలు కొని పుట్టిన బిడ్డకు సంవత్సరం నిండే వరకు వస్తాయన్నారు. కిల్కారి వాయిస్ కాల్స్ వారానికి ఒకసారి గర్భిణీ, బాలింతల మొబైల్స్‌కి వస్తాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 01244451660ని గర్భిణీలు, బాలింతలు వారి మొబైల్‌లో సేవ్ చేసుకున్నట్లయితే కాల్ వచ్చినప్పుడు పూర్తిగా సమాచారాన్ని వినగలుగుతారని, ఒక వేళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలని అనుకుంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కి చేసి వినవచ్చని వివరించారు. వైద్యాధికారులు డి.శ్రీనివాస్, టి.శివపార్వతి, సీహెచ్ఓ వెంకట రమణ పాల్గొన్నారు.

గుంటూరు ఛానల్ వంతెన పరిశీలన

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన కాకాని నుంచి గొల్లమూడి వెళ్లు రోడ్డులో గల గుంటూరు ఛానల్‌పై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరిందని దానిని వెంటనే పునరుద్ధరించాలని గత నెల 26న గుంటూరు కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్ సెల్‌లో కె.వసంతరావు అనే వ్యక్తి అర్జీ ఇచ్చారు. స్పందించిన అధికారులు మంగళవారం వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అవినాష్ మాట్లాడుతూ గుంటూరు ఛానల్‌ను త్వరలోనే ఆధునీకరిస్తామని, ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని, ప్రస్తుతం వారం పది రోజుల్లో గుంటూరు ఛానల్ కాలువ కట్ట పొడవున ఎక్కడైతే కట్టలు తెగినవో ఆయా ప్రాంతంలో మరమ్మత్తులు ప్రారంభిస్తామని తెలియజేశారు.

చలో విజయవాడ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 5న జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు అందరూ తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా పిలుపునిచ్చారు. మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా అధ్యక్షతన మంగళగిరి తాలూకా యూనిట్ కార్యవర్గ సమావేశం, ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చాంద్ బాషా మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే సంఘానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమస్యలే ప్రధాన అజెండాగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదరత్తయ్య, మురళి, మాధవరావు, శ్యామ్ యశోదరావు, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు రాజకీయాలకు పేటెంట్ జగనే

విశాలాంధ్ర- గుంటూరు సిటీ: వెన్నుపోటు రాజకీయాలలో సిద్ధహస్తుడు... పేటెంట్ హక్కు కలిగిన ఏకైక వ్యక్తి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అని టీడీపీ జిల్లా అధ్యక్షులు, తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ను అడ్డం పెట్టుకుని రూ.లక్షల కోట్లు దోచుకుని, అదే పార్టీ కి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడు. ఎత్తుకుని పెంచిన బాబాయ్ ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకులని కాపాడుతూ రక్తసంబంధానికి వెన్నుపోటు పొడిచాడు. ఆస్తి కోసం తల్లి, చెల్లినీ ఇంటినుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. రాష్ట్రంలో పరామర్శల పేరుతో కొత్తనాటకానికి తెరలేపారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 1వ తేదీనే 4 వేలు పెన్షన్లు పంపిణీ, 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి.. మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నామని అన్నారు. గంజాయి ముఠాను పరామర్శించడానికి తెనాలి పర్యటనకు జగన్మోహన్ రెడ్డి రావడం చూస్తే సిగ్గుపడాల్సిన విషయమన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ దాసరి రాజామాష్టారు, కంచర్ల శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో కిశోరీ వికాసం

విశాలాంధ్ర- రొంపిచర్ల: మండలంలో సంతగుడిపాడు, రొంపిచర్ల, ఆరే పల్లి, విప్పర్ల, మాచవరం గ్రామాలలో గల అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం ఐసిడియస్ ఆధ్వర్యంలో కిశోరీ వికాసం జరిగింది. కిశోరీ బాలికలకు, కౌమార బాలికలకు నాయకత్వ లక్షణాలు గురించి, సమర్థత గురించి వివరించారు. అదేవిధంగా లింగవివక్షత, సమానత్వం పై అవగాహన కలిగిస్తూ గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్ వైజర్లు కె.శశిదేవి, ఎస్.కె.షమీమ్ సుల్తానా, పల్నాడు జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సభ్యురాలు శైలజా, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆర్ఐ యోబు బాధ్యతలు

విశాలాంధ్ర- దుర్గి: తహశీల్దార్ కార్యాలయంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్‌గా చాగంటి యోబు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన గురజాల ఆర్డీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ ఇటీవల జరిగిన మార్పులు చేర్పులు లలో భాగంగా ఈయనను దుర్గి మండలంనకు ఆర్ఐగా బదిలీ పై వచ్చారు. ఇక్కడ సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన తోట నిర్మల గత నెల 31న పదవీ విరమణ చేశారు. దీంతో ఆయన బదిలీ పై దుర్గికి వచ్చారు. ఆయన తహసీల్దార్ ఫణీంద్ర కుమార్ ను కలిసి ఆర్డర్ కాపీ నిచ్చి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.

విద్యార్థులకు పోషకాహారం అందించాలి

విశాలాంధ్ర- నూజెండ్ల: డొక్కా శీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు అందించాలని విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర అన్నారు. నూజెండ్లలో మంగళవారం మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు శిక్షణ తరగతులను, అలాగే వంటల పోటీలను నిర్వ హించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతు లను ప్రదానం చేశారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన వంటలు వండి వడ్డించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ పద్మావతి, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో 'కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపెయిన్'

విశాలాంధ్ర-పెద కూరపాడు : కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపెయిన్ కార్యక్రమం పెదకూరపాడు 1వ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 75 తాళ్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సరళ, డీసీపీయూ యూనిట్ నుంచి ప్రశాంత్ కుమార్, మహిళా పోలీసులు స్రవంతి, శ్రీలక్ష్మి, తిరుమల విమల, వీఓఏ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కార్యకర్తలు సీహెచ్. సామ్రాజ్యం, బీవీ సామ్రాజ్యం, కుమారి, వెంకటలక్ష్మి, స్రవంతి, కరిమున్ గౌసియా పాల్గొని మాట్లాడుతూ సీడీపీఓ మాట్లాడుతూ కిషోర్ బాలికలు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని, అలాగే సాధికారత దిశగా అందరూ కూడా ఆ దిశగా ప్రయత్నం చేయాలన్నారు. దీంతో పాటుగా యోగా ప్రాముఖ్యత, ఫిజికల్ గేమ్స్‌పై అవగాహన ఏర్పాటు చేసినట్లు సూపర్ వైజర్ మున్ని తెలిపారు.

వెన్నుపోట్లకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్ర రాజకీయాల్లోనే మోసం, అవినీతి, వెన్నుపోట్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచిన ఘనుడు జగన్ రెడ్డి అని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తి నైజాన్ని గుర్తించి రాష్ట్ర ప్రజలు జూన్ 4, 2024 ఎన్నికల ఫలితాల్లో తగిన గుణపాఠం నేర్పారని, కూటమికి అఖండ మెజారిటీతో ఆశీస్సులు అందించారన్నారు. ఇప్పుడు మద్యం కుంభకోణం బట్టబయలై అరెస్టు భయంతో కొత్త డ్రామాలు మొదలుపెట్టి కూటమి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. జూన్4న వెన్నుపోటు దినంగా నిర్వహించాలని వైకాపా అధ్యక్షుడు జగన్ ఇచ్చిన పిలుపుపై మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తీవ్రంగా స్పందించారు. ఒక్కఛాన్స్ అన్న మాటల్ని నమ్మి ప్రజలు అధికారం ఇస్తే 85% హామీలను ఎగనామం పెట్టిన అసలైన వెన్నుపోటుదారు జగన్ అన్నారు. తొలి ఏడాదిలో కనీసం 10% కూడా అమలు చేయలేదని, ఉన్న పథకాలను కూడా రద్దు చేసిన విషయం అప్పుడే మరిచి పోతే ఎలా అని ఎద్దేవా చేశారు. సొంత బాబాయి హత్యలో నిందితులను కాపాడడం, ఆస్తి కోసం తల్లి-చెల్లిని గెంటేయడం, వైసీపీని శివకుమార్ నుంచి లాక్కోవడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులను లక్షల కోట్లలో కొల్లగొట్టడం ఇవేనా జగన్ అర్హతలని చురకలు వేశారు. మద్య నిషేధం అమలు గాలికి వదిలి, అన్న క్యాంటీన్లు రద్దు చేసి, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ ఊసు పట్టని జగన్ అసలు ఏ మొహం పెట్టుకుని ఇంకా ప్రజల మధ్యకు వస్తున్నాడో అర్థం కావడం లేదన్నారు. ఎవరిది మోసం? ఎవరిది సంక్షేమ శకం? అనేది అంచన వేసే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు 151 నుంచి 11కు దించి మూల కూర్చోబెట్టినా బుద్ధి మార్చుకోక పోతే ఎలా అని తూర్పారా బట్టారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 70% హామీలు నెరవేర్చి సంక్షేమ పాలనకు నాంది పలికారన్నారు. నెలకు రూ. 2720 కోట్లు, ఏడాదికి రూ. 34,000 కోట్లతో పింఛన్లు అందిస్తున్నామని అన్నారు. దీపం-2 కోసం రూ.2684 కోట్లతో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. రూ.1200 కోట్లతో 20,000 కి.మీ రోడ్ల మరమ్మతులు, చెత్త పన్ను రద్దు చేశామని, రూ.1674 కోట్ల ధాన్యం బకాయిల చెల్లించామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మత్స్యకారులకు రూ.20వేలు చొప్పున భరోసా అందిస్తున్నామని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో 13,000పైగా పంచాయతీల్లో రూ.4500 కోట్లతో 30,000 పనులు చేపట్టామని గుర్తుంచుకోవాలన్నారు. జగన్ రద్దు చేసిన 94 కేంద్ర పథకాల్లో 73 పునరుద్ధరించామని, బీసీలకు ఇటీవలి బడ్జెట్‌లో రూ.47,456 కోట్లు కేటాయించామన్న జీవీ వీటిల్లో ఏది వెన్నుపోటు, ఎవరిది మోసమో ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట : పట్టణంలో విద్యుత్ వినియోగదారులకు లోవోల్టేజ్ సమస్య తీర్చటంలో భాగంగా స్థానిక ఏనుగుల బజార్‌లో బాపనయ్య నగర్‌లో ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అరవిందబాబు మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రోత్సాహంతో నరసరావుపేట నియోజకవర్గంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేసుకోవడం జరిగిందని, వాటిలో భాగంగా పట్టణంలోని ఏనుగుల బజార్, బాపనయ్య నగర్‌లో నూతనంగా ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారి సిహెచ్. రాంబట్లు మాట్లాడుతూ సుదీర్ఘకాలం నుండి వినియోగదారులకు ఈ ప్రాంతంలో సమస్య ఉందని పేర్కొన్న తరుణంలో స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల ఆధారంగా ఈ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఒక్కొక్కటి సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో మంజూరు చేసుకుని ప్రారంభించారన్నారు. నియోజకవర్గంలో విద్యుత్ శాఖకు సంబంధించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రాబోయే రోజుల్లో నిరంతర విద్యుత్ కోసం అన్ని ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన కింద రాయితీతో కూడిన సోలార్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్లు రఫీ, సురేంద్రబాబు, విద్యుత్ శాఖ సిబ్బంది ఆర్.బంగారయ్య, లైన్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నివారణ ర్యాలీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడవ రోజైన మంగళవారం మలేరియా నివారణ మాసోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి చెరువుకట్ట సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు మలేరియా వ్యాధి పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జగన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ మలేరియా ప్రాణాంతక వ్యాధి అని అన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా పారే విధంగా చేస్తే ఈ వ్యాధిని నివారించవచ్చునని అన్నారు. ఇళ్ళ ముందు ఉన్న మురికి కాల్వల్లో నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశముందని అన్నారు. వాతావరణంలో మార్పులు వలన జలుబు, దగ్గు, జ్వరము వంటి సాధారణ వ్యాధులు, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఆయా వ్యాధులు వచ్చిన వారు వెంటనే వైద్యులను సంప్రదించి నివారణ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ ఓ చంద్రశేఖర్, హెల్త్ సూపర్ వైజర్ రామయ్య, హెల్త్ అసిస్టెంట్లు కిరణ్ కుమార్, సురేష్, ఎఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజాప్రభుత్వంలో ఏడాది సంబరాలు



విశాలాంధ్ర-పిడుగురాళ్ల : రాష్ట్రంలో జూన్ 4న నరకాసుర వధతో... సైకో ప్రభుత్వ పాలన నుంచి విముక్తి జరిగి.. ప్రజా ప్రభుత్వం ఏర్పడి బుధవారంకు ఏడాదైన సందర్భంగా ఎన్‌డీఏ శ్రేణులు పండుగ జరుపుకునే పరిస్థితి ఉందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో గత ప్రభుత్వ అరాచక విధానాలను ఎండగట్టారు. ఏకపక్ష విజయాన్ని అందించిన ప్రజలకు రుణ పడి ఉంటూ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా పనిచేస్తామన్నారు. ఆర్థిక నేరగాడైన జగన్‌మోహన్ రెడ్డిని గద్దెదింపిన రోజు ప్రజలకు ఓ దీపావళి పండుగ రోజన్నారు. తల్లిని, చెల్లిని వంచించిన వాడు అసలు సిసలు వెన్నుపోటు దారుడని, బాబాయిని గొడ్డలి పోటుతో చంపి గుండె పోటుగా నమ్మించే ప్రయత్నం చేసిన వాడు వెన్నుపోటుదారుడని, నమ్మి ఓట్లు వేసి 151 సీట్లు ఇచ్చిన ప్రజల్ని వంచించిన నయవంచకుడు, వెన్నుపోటుదారుడు జగన్‌మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం సీఎంగా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడతుందన్నారు. తెనాలిలో గంజాయి తాగి కానిస్టేబుల్‌పై దాడి చేసిన వ్యక్తులను జగన్‌మోహన్ రెడ్డి పరామర్శించడం దేనికి సంకేతమో వైసీపీ నాయకులు చెప్పాలన్నారు. ఈ వైసీపీ వెన్నుపోటుదారులను శాశ్వతంగా సమాధి కట్టాలని కోరారు. ఎన్డీఏ శ్రేణులు గురజాల నియోజకవర్గంలో నరకాసుర వధ పేరుతో బాణసంచా కాల్చి సంబరాలు చేయాలని కూటమి శ్రేణులకు యరపతినేని విజ్ఞప్తి చేశారు.

రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు

విశాలాంధ్ర- గురజాల: ఖరీఫ్ సీజన్ కు సరైన నాణ్యమైన అధిక దిగుబడినిచ్చే విత్తనాలను రైతులకు అందించాలి. విత్తనాల కంపెనీలకు సంబంధించిన సోర్స్ ఆఫ్ సర్టిఫికెట్ లేకుండా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారిణి మద్దినేని సంధ్యారాణి హెచ్చరించారు. మంగళవారం గురజాలలో గాంధీ బొమ్మ రహదారి, గుంటూరు రోడ్డు లోని విత్తనాల విక్రయ షాపులను ఆకస్మిక తనిఖీని నిర్వహించారు. అలానే రైతులు విత్తనాలు కొనుగోలు సమయంలో విత్తనం ఏ కంపెనీకి చెందినదో, రకం పేరు, లాట్ నంబర్‌తో సహా వ్రాయించుకోవాలన్నారు. రసీదును పంట దిగుబడి వచ్చేవరకు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా విత్తన షాపులలోని క్రయ,విక్రయ రికార్డులన పరిశీలన జరిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

స్టైల్ ఫౌండేషన్‌కు శంకర్ సాయం

విశాలాంధ్ర-గురజాల: గురజాలకు చెందిన నవభారత్ మెడికల్ షాప్ అధినేత కావూరి శంకర్ స్టైల్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు. స్థానిక శ్రీ పాత పాటమ్మ అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నగర పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ భీమరాజు ప్రారంభించారు. అన్నదానం కార్యక్రమంలో భక్తులు, వృద్ధులు, అనాధలు, యాచకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ బండి రవి, కనకం హనుమంతరావు, గుండా సైదారావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతకు యోగ దోహదం

విశాలాంధ్ర-నరసరావుపేట : యోగాంధ్రలో భాగంగా నరసరావుపేటలో యోగా వీధిలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి మణికంఠ మాట్లాడుతూ జిల్లా ప్రజలు, యువత ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యోగా మానసిక ప్రశాంతతకు, ఒత్తిడి నియంత్రణకు ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. నిత్యం విధుల్లో ఒత్తిడికి లోనయ్యే సిబ్బందికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది పాల్గొన్నారు.

జగన్‌ను సైకో అనడంలో తప్పులేదు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తెనాలిలో గంజాయి విక్రయాలు, సామాన్యుల పై దాడులు, మహిళల పై వేధింపులు, హింసాత్మక ఘటనలకు పాల్పడిన నేరస్థులను పరామర్శించటానికి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డిని సైకో కింగ్ అనటంలో తప్పు లేదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మనీలాండరింగ్, క్విడ్ ప్రోకో కేసులు, క్రిమినల్ కేసులు ఉన్న జగన్ రెడ్డి తెనాలిలో రౌడీ షీటర్లను పరామర్శించటం సిగ్గు చేటని, గంజాయి బ్యాచ్ కు డాన్ లాగా జగన్ రెడ్డి మారిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో దళిత డాక్టర్ సుధాకర్ ను ఎలా హింసించి చంపారో, దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను చంపి డోర్ డెలివరీ చేసారో, అంబేద్కర్ విదేశీ విద్య, యస్సీ కార్పోరేషన్ ను ఎలా నిర్వీర్యం చేసారో ప్రజలు ఎవరు మర్చిపోలేదన్నారు. పోలీసులు, రౌడీ షీటర్ల మీద చర్యలు తీసుకుంటే దానిని రాజకీయం చేయాలని చూడటం జగన్ మోహన్ రెడ్డి క్రిమినల్ ఆలోచనలకు నిదర్శనమని, ఇటువంటి పర్యటన్లు చేస్తే త్వరలోనే వైసిపి కనుమరుగు అవ్వటం ఖాయమని ఎమ్మెల్యే మాధవి జోస్యం చెప్పారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవి మంగళవారం ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వాటిని వెంటనే పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి చేశారు. అనంతరం 55 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.

సాంస్కృతిక ఉద్యమాల సారథి సుకుమారన్

విశాలాంధ్ర-తెనాలి : కమ్యూనిస్టు యోధునిగా స్నేహ శాంతి సాంస్కృతిక ఉద్యమాల సారధిగా సౌమ్యుడిగా టి.ఎస్. సుకుమారన్ అందరి మన్న నలు పొందారని నిజమైన కమ్యూ నిస్టుగా జీవితం సాగించారని వక్తలు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ కార్యాలయ సమావేశ హాలులో మంగళవారం సుకుమారన్ సంస్మరణ సభ జరి గింది. సభకు ఇస్కఫ్ అధ్యక్ష వర్గీయు లు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ సుకుమారన్‌కు తెనాలి పట్టణంలో, గుంటూరు జిల్లాలో ఒక ప్రత్యేక స్థానం ఉందని శాంతి స్నేహ సంఘా ల పురనుద్ధరణకు నిరంతరం కృషి చేశారని చెప్పారు. ఇస్కఫ్ కార్యాకలా పాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విస్తృ తంగా నిర్వహించారన్నారు. జాతీయ స్థాయిలో అనుబంధ సంఘాలను బలోపేతం చేయడానికి జీవితాంతం నిరంతర కృషి చేశారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏ సాంస్కృతిక కార్య క్రమం జరిగిన గుర్తుకు వచ్చేది సుకుమారన్ అన్నారు. సమాజానికి తన వంతు ఏదో ఒకటి చేయాలని ఆతృత చూపేవారని చెప్పారు. అఖిల భారత స్థాయిలో కూడా నిర్విరామ కృషి చేశారన్నారు. ఇస్కఫ్ ఉద్య మానికి సుకుమారన్ లేని లోటు తీర్చలేదన్నారు. ఆయన సేవలు స్నేహ సాంస్కృతిక పయనంలో ఒక మైలు రాయని తెలిపారు. విశాఖపట్నంలో జాతీయ స్థాయి నృత్యోత్సవాలు నిర్వ హించేవారని తెనాలి నుండి ఇస్కఫ్ సంఘం వారిని ఆహ్వానించి ఆ కార్య క్రమాల్లో ప్రధాన పాత్ర నిర్వహిం చేందుకు అవకాశం ఇచ్చిన ఘనత సుకుమారన్‌కు చెందుతుందన్నారు. ఇస్కఫ్ జిల్లా నాయకురాలు శ్రీదేవి మాట్లాడుతూ సుకుమారన్ ఇస్కఫ్ జాతీయ కార్యదర్శిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గతంలో విశిష్ట సేవలను అందించారన్నారు. దేశవ్యాప్తంగా ఇస్కఫ్‌లో పనిచేస్తున్న ఎందరో నాయ కులు కార్యకర్తలను పేర్లతోనే పలక రించేంత సాన్నిహిత్యం సుకుమారన్‌కు ఉందన్నారు. ఇస్కఫ్‌తో 50 సంవత్సరాల అనుబంధం ఆయనదని చెప్పారు. సుకుమారన్ బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 26,27 తేదీల్లో మదనపల్లిలో జరిగిన ఇస్కఫ్ రాష్ట్ర 20వ మహా సభలో పాల్గొని సభల విజయవంతా నికి కృషి చేసి మార్గదర్శకునిగా నిలిచారని చెప్పారు. సభలో ఇస్కఫ్ నాయకురాలు బెజ్జంకి నాగమణి, తెనాలి డివిజన్ ఇస్కఫ్ నాయకులు నారాయణరావు,బాలస్వామి, అనూ రాధ, వివేక తదితరులు పాల్గొన్నారు. సభా ప్రారంభంలో ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి, తెనాలి ఆధ్వర్యంలో సుకు మారన్ సంతాప సభ జరిగింది. ప్రజా నాట్యమండలి నాయకులు నీలాం బ్రం, అరసం నాయకులు కనపర్తి బెన హర్, ఇస్కఫ్ నాయకులు శ్రీనివాస రావు, నరేంద్ర నివాళులర్పించారు.

లోకేష్‌తో జగన్ పది నిమిషాలు డిబేట్‌లో కూర్చోగలరా..?: మంత్రి

విశాలాంధ్ర-తాడేపల్లి : వైసీపీ నేతలకు వైసీపీ మొదటి వర్ధంతి శుభా కాంక్షలు అంటూ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవాచేశారు. జగన్ వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. జగన్ బ్రతుకే వెన్నుపోటుతో ప్రారంభించారన్నారు. మంగళవారం తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని శ్రీ పార్క్ అండ్ గ్రాండ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా సురేఖను జగన్ పట్టించుకోలేదని.. వెన్నుపోటుదారుడుగా ప్రత్యేక స్థానం జగన్‌కే సొంతం అని విమర్శించారు. చెల్లిని, తల్లిని అధికారంలోకి రాగానే బయటకు గెంటేయడం వెన్నుపోటు కాదా? అని ప్రశ్నిం చారు. బుడమేరు ఏంటనేది కూడా తెలీకుండా అప హాస్యం పాలయ్యారని.. వైసీపీ బ్యానర్ వివాదంపై రామచంద్రాపురంలో కంప్లైంట్ ఇచ్చామన్నారు. సెక్షన్ 505, 504ల గురించి తెలీదా బ్యానర్ వెంటనే తీయకపోతే.. శిక్షకు గురౌతారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ పథకాలు తీసేసి బడుగు బలహీన వర్గాల వెన్నుపోటు దారుడు జగన్ కాదా? కల్తీ మద్యాన్ని అందించి ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం నిజం కాదా? అని విమర్శిం చారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని.. శవ రాజకీయాలు, డైవర్షన్ పాలిటిక్స్ వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య అంటూ మంత్రి వాసం శెట్టి సుభాష్ ఆరోపించారు. లోకేష్‌తో పది నిమిషాలు జగన్ డిబేట్‌లో కూర్చోగలరా? డిబేట్‌లో జగన్‌కు ఉన్న నాలెడ్జ్ ఎంతో తెలిపోతుందన్నారు. విజయసాయి రెడ్డి వైసీపీ నుంచి వచ్చి అప్రూవర్‌గా మారరని.. వైసీపీ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలకు అనవసరపు బ్యానర్లు పెట్టి శిక్షల పాలవ్వద్దని విన్నవించారు. జగన్ మానసిక స్థితి బాగోలేదన్నారు. తుని రైలు ఘటనపై గత ప్రభుత్వ హయాంలో కులాల మధ్య కుంపటి పెట్టారని ఆరోపించారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ట్రాక్టర్

విశాలాంధ్ర-పెదకాకాని : మద్యం మత్తులో ట్రాక్టర్ నడిపి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం షేక్ బాబావలి మద్యం సేవించి ముస్లిం స్మశాన వాటిక వద్ద ఉన్న విద్యుత్ స్తంభాన్ని ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. విద్యుత్ స్తంభం పూర్తిగా విరిగి కింద పడింది. సమీపంలో ఉన్న స్థానికులు వెంటనే అప్రమత్తం అవ్వడంతో వారు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనం నడిపి ప్రమాదాన్ని కారణమైన బాబావలిపై చర్య లు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై విద్యుత్ అధికారులను వివరణ కోరగా తన ఖర్చులతో తిరిగి నష్టాన్ని భర్తీ చేయకపోతే తగిన చర్య లు తీసుకుంటామని తెలియజేశారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM

EA-/2024 In
EP No: 240/2023 In OS 172/2015

Between:
N.V.S. Sharma(died) and others represented by SPA holder Sri N. narasimha sasthri, Hndu, Male, 52 yeras, D.No. 1-12, Ardavaram, Ganapa varam Mandal, W.G.Dt. ....**Plaintiff**

and

1. Kalanadabatta Jaganadha Sastry(Died), S/o.Suryanarayana Sastry, Hindu, Male, 55 years, advocate, Flat No.23, D.No.8-30, near Viceroy Public School Sai Nagar, Shiridi Colony, Thotapalem, Vizianagaram.

2. Gunturi Vinodha, W/o, Late Krishnarao, Hindu, Female, 42 years, Pro perties, D.No.4-4-137, Viswambara Apartment, 6/1, Chandramouli Nagar, Guntur-7.

3.Gunturi Lavanya, D/o.krishnarao, Hindu, Female, 18 years, Student, D.no 4-4-137, Viswambara Apart ment, 6/1 Chandramouli Nagar, Guntur-7

4. Gunturi sowjanya, D/o. Krishnarao, Hindu, Female, 16 years, Student, D. no.4-4-137, Viswambara Apartment, 6/1 Chandramouli Nagar, Guntur-7

5. Gunturi Venkatesh, S/o Krishnarao, Hindu, Male, 13 years, Student, D.No.4-4-137, Viswambara Apartment 6/1, Chandramouli Nagar, Guntur-7

6. Gunturi Lakshmamma W/o. Venka teswarlu, Hindu, Female, 75 years, Properties, Dirisavancha Village, Kangiri Mandal, Prakasam district.

...... **Defendants**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు పై దావాలో గల E.Pలో ఆరు గురు జె.డి.ఆర్ లు కలరు. అందులో జే డిఆర్ 1. (Died), జె డీ ఆర్ 6 (ex party).

సదరుపై దావాలో మిగిలిన జెడిఆర్ 2,3,4, 5లకు పై దావా తేదీ 18/06/2025న మీ హాజరు నిమిత్తం శ్రీవారి కోర్టులో ఉన్నందున తమరు కుద్దున గాని ఏజెంట్ ద్వారా గాని వకీల్ ద్వారా గాని ఆరోజు ఉదయం 10:30 గంటలకు హాజరు కావలసి ఉన్నది. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఆర్డర్ ప్రకారము)

కె.శ్రీనివాసరావు, అడ్వకేట్
విశాఖపట్నం, 9390777170

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM

EA-/2024 In
EP No: 239/2023 In O.S. 170/2015

Between:
N.V.S. Sharma(Died) and others represented by SPA holder Sri N. Narasimha Sasthri, Hindu, Male, 52 yeras, D.No. 1-12, Ardavaram, Ganapavaram Mandal, W.G.Dt. ....**Plaintiff**

and

1. Gunturi Vinodha, W/o, Late Krishnarao, Hindu, Female, 42 years, Pro perties, D.No.4-4-137, Viswambara Apartment, 6/1, Chandramouli Nagar, Guntur-7

2.Gunturi Lavanya, D/o. Krishnarao, Hindu, Female, 18 years, Student, D.no.4-4-137, Viswambara Apartment, 6/1 Chandramouli Nagar, Guntur-7

3. Gunturi Sowjanya, D/o. Krishnarao, Hindu, Female, 16 years, Student, D. no.4-4-137, Viswambara apartment, 6/1 Chandramouli Nagar, Guntur-7

4. Gunturi Venkatesh, S/o.Krishnarao, Hindu, Male, 13 years, Student, D.no. 4-4-137, Viswambara Apartment 6/1, Chandramouli Nagar, Guntur-7

5. Gunturi Lakshmamma, W/o. Venka teswarlu, Hindu, Female, 75 years, properties, Dirisavancha Village, Kanigiri Mandal, Prakasam District.

...... **Defendants**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు పై దావాలో గల E.Pలో 5గురు జె.డి.ఆర్‌లు కలరు. అందులో జెడిఆర్ 5 (ex party) సదరుపై దావాలో మిగిలిన జెడిఆర్ 1,2,3,4,లకు పై దావా తేదీ 18/06/2025న మీ హాజరు నిమిత్తం శ్రీవారి కోర్టులో ఉన్నందున తమరు కుద్దున గాని ఏజెంట్ ద్వారా గాని వకీల్ ద్వారా గాని ఆరోజు ఉదయం 10:30 గంటలకు హాజరు కావలసి ఉన్నది. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఆర్డర్ ప్రకారము)

కె.శ్రీనివాసరావు, అడ్వకేట్
విశాఖపట్నం, 9390777170

CHANGE OF NAME

I, MALAPAKA LAKSHMIKANTAMMA (Old Name), D/o. **M. Ramakrishna Paramahamsa**, Resident of Door No: 26-15-17, Z.P. Compound, Nagarampalem, Guntur - 522004, Guntur District, Andhra Pradesh. I have changed my name as **PRAVRAJIKA BODHAMAYA PRANA** (New Name) D/o. **M. Ramakrishna Paramahamsa.** Hereafter my name is known as **PRAVRAJIKA BODHAMAYA PRANA** (New Name) D/o. **M. Ramakrishna Paramahamsa.**

CHANGE OF NAME

I, **LALITHA R** (Old Name), D/o. **Ramachandra Sharma K J**, Resident of Door No: 26-15-17, Z.P. Compound, Nagarampalem, Guntur - 522004, Guntur District, Andhra Pradesh. I have changed my name as **PRAVRAJIKA DHARMATMAPRANA** (New Name) D/o. **Ramachandra Sharma K J.** Hereafter my name is known as **PRAVRAJIKA DHARMATMAPRANA** (New Name) D/o. **Ramachandra Sharma K J.**

LOSS OF PASSPORT

I, **PADMAVATHI RODDA** D/o. **Subbareddy Lankapothu**, R/o. D.No.26-15-19, Zilla Parishad Compound, Sri Satya Sai Santhi Sudha, Guntur - 522004, Guntur District, A.P. I lost my original Passport No.**A4956358** (Issued on 12-02-1998 at Vijayawada) while I was traveling in Nagarampalem premises, Guntur. If anybody finds it, please inform me through cont no:**9292453361.**

CHANGE OF NAME

I, **GUMMADIDALA NAGALAKSHMI** (Old Name) W/o Gummadidala SrinivasaRao, Employee, R/o D. No.6-254, Jonnalagadda (V), Narasa raopet (M), Palnadu Dist., A.P. I have changed my name to **ALAVALA ANANTHA NAGALAKSHMI** (New Name) W/o Gummadidala SrinivasaRao. Hereafter my name known as **ALAVALA ANANTHA NAGALAKSHMI** W/o Gummadidala SrinivasaRao.

CHANGE OF SURNAME

I, BANDLA SAILAJA (Old Name), W/o. **Bandla Koteswara Rao**, Resicent of D.No.16-8-451, Flat No:3, Srinivas Nilayam, C Lane, Vijayapuri Colony, Dead End, JKC College Road, Guntur, Guntur District - 522006, Andhra Pradesh. I have changed my surname as **NANDAMUDI SAILAJA** (New Name) W/c. **Bandla Koteswara Rao.** Hereafter my surname is known as **NANDAMUDI SAILAJA** (New Name) W/o. **Bandla Koteswara Rao.**

బహిరంగ ప్రకటన

నాక్లయింట్ మహమ్మద్ జాన్ పీరా గారి కుమారుడు మహమ్మద్ అబ్దుల్ లతీఫ్, నంబూరు గ్రామం అను వారి నుండి సమాచారం పొంది విషయాలను తెలియపరచడమైనది.నా క్లయింట్ ది.29.05. 2025న సుమారు ఉదయం 11:00 గంటల సమయంలో పెదకాకాని సబ్ రిజిస్ట్రారు వారి కార్యా లయం నుండి ఇంటికి వెళ్ళుచుండగా మార్గమధ్యం లో తన ఆస్తికి సంబంధించిన పెదకాకాని సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టర్ కాబడిన భాగ పంపిణీ దస్తావేజు నెం.3630/2014నకు లింకు దస్తావేజు అయినటువంటి విక్రయ దస్తావేజు 2084/1943 ఒరిజినల్ దస్తావేజు ఎక్కడో పోయి నది. సదరు లింకు దస్తావేజు 2084/1943 కోసం ఎంత వెతికినను, ఎక్కడ వెలుపలిని విచారించి ననూ ప్రయోజనం లేక పోయింది. ఈ దస్తావేజు డాక్యుమెంటు ఎవరికైననూ దొరికిన యెడల యీ క్రింది అడ్రస్సు తెలియపరచగలరు. సదరు డాక్యుమెంటును దుర్వినియోగపరిచినచో ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. అట్లు చేసిన యెడల శిక్షార్హులు.

షేక్ సుభాని, అడ్వకేట్, పాత డోర్ నెం:24-24-67, కొత్త డోర్ నెం:81-14-1213, 13/1, నల్లచెరువు, గుంటూరు. సెల్:9949398737.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరుజిల్లా వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్ గుంటూరులో

C.C. No. 315 / 2023

బిట్వీన్:
శ్రీమతి మండవు అనిత ...కంప్లైనెంట్

మరియు

రామకృష్ణ కిచన్ గ్యాలరీ రిప్ బై ఇట్స్ ఆథరైజ్ పర్సన్, కొప్పురావూరు రామకృష్ణ ...ఆపోజిట్‌పార్టీ లు,

రామకృష్ణ కిచన్ గ్యాలరీ రిప్ బై ఇట్స్ ఆథరైజ్ పర్సన్, కొప్పురావూరు రామకృష్ణ, నివాసం డోర్.నెం.6-4-3/ఎ, ఫినకేర్ బ్యాంక్ ఎదురు,4/5 అరండల్‌పేట, గుంటూరు - 522002.

పై నెంబరు C.C లో ఆపోజిట్ పార్టీ అయిన మీకు గౌరవ గుంటూరుజిల్లా వినియోగదారుల కమీషన్ వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయు చున్నందున గౌరవ కమీషన్ వారు మీకు నోటీసును ఈ పేపర్ ప్రకటనద్వారా తెలియపరచమని ఆర్డరువేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:25-06-2025న ఉ.గం.10-30ని.లకు పై తెలిపిన శ్రీయుత గుంటూరుజిల్లా వినియోగదారుల కమీషన్ వారి యెదుట మీరు స్వయంగా గానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీయుత గుంటూరుజిల్లా వినియోగదారుల కమీషన్ వారి అనుమతితో)

యడ్లపల్లి శ్రీనివాసరావు,
కంప్లైనెంట్ తరపు అడ్వకేటు, గుంటూరు, సెల్ : 9515601965

ప్రకటన

మా క్లయింటు పల్నాడు జిల్లా, వినుకొండ టౌన్, కొండమెట్ట బజార్, డోర్ నెం.14-62 నివాసి చాపలమడుగు చిన్న సైదా గారి భార్య మహబూబ్ బీ, సెల్: 9177385988 ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా!

నల్లపాడు ఎస్.ఆర్.ఒ నందు మా క్లయింటు పేరుతో రిజిస్టరు కాబడిన దఖలు దస్తావేజు ద. నెం. **2524/ 2000**కు లింకులు అయిన దస్తావేజు నెం. **3771/1947 & 3471/ 1946**లను సు మా క్లయింటు తన ఇంటినుండి వినుకొండలోని లాయర్స్ స్ట్రీట్‌లోని ఫోటోస్టాట్ సెంటరుకు వెళ్ళు చుండగా పోగొట్టుకొనుట జరిగినది. తదుపరి ఈ లింకు దస్తావేజు కొరకు వెతికినను కనిపించలేదు. ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యడల పై తెలిపిన నా అడ్రస్సుకు కానీ లేక మా క్లయింటు అడ్రసుకు కానీ వెంటనే అందజేయగలరు.

పి. సైదారావు, బి.కామ్, బి.ఎల్,
అడ్వకేట్,
లాయర్స్ స్ట్రీట్, కొత్తపేట, వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా. సెల్ : 9440825595
saidarao.potluri@gmail.com

ప్రధానోపాధ్యాయుల పోస్టులన్నీ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులతోనే భర్తీ చేయాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులను కేటాయించారని, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయ పోస్టులన్నీ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వర రావు, రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం చిలకలూరిపేట పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయ పోస్టులన్నీ సెకండరీ ఉపాధ్యాయులతోనే భర్తీ చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ, సదరు పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్కు(డీఎస్సీ)కి కూడా కేటాయిస్తున్నారనే సమాచారం రావడం చాలా బాధాకరమన్నారు. మోడల్ ప్రాథమిక పాఠశాలలకు కేటాయించిన ప్రధానోపాధ్యాయుల పోస్టులను 100 శాతం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలని, అలాకాకుండా పాఠశాల సహాయకుల స్థాయిని తగ్గిస్తూ వారిని తాత్కాలిక ప్రాతిపదికన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నియమించడం అటు విద్యావ్యవస్థకు ఇటు ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా ఉందన్నారు. ఈ చర్యను ఉపాధ్యాయలోకం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, కావున ప్రభుత్వం మొండివైఖరి విడనాడి ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు ఉద్యమబాట పట్టేలోగా దీనిని సరిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పాఠశాల సహాయకుల సేవలను కేవలం ఉన్నత పాఠశాలల్లోనే వినియోగించుకుని, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను డైరెక్టర్ రిక్రూట్‌మెంట్ ద్వారా కాకుండా పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలని ఆయన కోరారు. మిగిలిన పాఠశాల సహాయకులను తాత్కాలికంగా నియమించినప్పటికీ భవిష్యత్‌లో వీరి స్థానంలో సెకండరీ గ్రేడ్ టీచర్స్‌కే ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. గత 15 ఏళ్లుగా మున్సిపల్ పాఠశాలల్లో పదోన్నతులు అరకొరక ఇవ్వడం జరిగిందని, ఈ ప్రభుత్వం అత్యధికంగా పోస్టులు మంజూరు చేసినందు వల్ల 15 ఏళ్లుగా పదోన్నతులకు నోచుకోని ఉపాధ్యాయులందరికీ ఈ పదోన్నతుల్లో అవకాశం కల్పించాలని కోరారు. సమావేశంలో పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వడ్లను జయప్రకాష్, నాదెండ్ల మండల అధ్యక్షులు షేక్ మక్బూల్ బాషా, కార్యదర్శి దుర్గాప్రసాద్, ఎడ్లపాడు మండల అధ్యక్షులు జి.కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, చిలకలూరిపేట మండల అధ్యక్షులు బొంత రవి, ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, సీనియర్ నాయకులు చావల మల్లేశ్వరరావు, జిల్లా మహిళా కన్వీనర్ ఎం.శారద తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నియంత విధానాలను ముక్తకంఠంతో ఖండించాలి: మారుతి

విశాలాంధ్ర-క్రోసూరు : కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతూ పేద ప్రజలపై పెనుభారాలు మోపుతూ నియంత పాలన సాగిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు సభ్యసమాజం ముక్తకంఠంతో ఖండించాలని పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన క్రోసూరులో ఏర్పాటు చేసిన సీపీఐ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం నాలుగు రోడ్ల మధ్య సీపీఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ దేశం సస్యశ్యామలంగా కొనసాగాలంటే అటు రైతు, ఇటు కార్మికుడు, వ్యవసాయ కూలీ, నిరుద్యోగ సమస్య పరిష్కరించబడినప్పుడే దేశం సంక్షోభం నుంచి బయట పడుతుందని, ఆ దిశగా పాలన యంత్రాంగం కొనసాగాలని డిమాండ్ చేశారు. అనంతరం క్రోసూరు మండల సీపీఐ కార్యదర్శిగా పోతుగంటి నాగేశ్వరరావుతో పాటు 9 మందితో మండల కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. కమిటీ సభ్యులుగా పి.యాదగిరి, కంచేటి పెద్దబ్బాయి, పాండు లక్ష్మణ్, తిరుపతిరావు తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసింది. సభలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రాము తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పోతుగంటి నాగేశ్వరరావుతో పాటు కమిటీ సభ్యులను జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, రామకృష్ణారావు, రాము అభినందించారు.

రేపటి కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలి: చాంద్‌బాషా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 5న చలో విజయవాడ కార్యక్రమాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే సంఘానికి మద్దతు తెలిపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమస్యలే ప్రధాన అజెండాగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళగిరి తాలూకా యూనిట్ కార్యవర్గ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం చాంద్‌బాషా మాట్లాడుతూ విజయవాడలో జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదరత్తయ్య, మంగళగిరి తాలూకా యూనిట్ మురళీ, కార్యదర్శి మాధవరావు, సహాధ్యక్షులు, కోశాధికారి శ్యామ్ యశోధరరావు, మహిళా ఉద్యోగులు సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో పర్యావరణ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-తుళ్లూరు : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 5వ తేదీన రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం అనంత వరం గ్రామంలో రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక పర్యావరణ కార్యక్రమా లను నిర్వహించనుంది. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొని మొక్కలు నాటను న్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజ ల్లో అవగాహన పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడమే కాక, నాయకులు స్వయంగా పాల్గొనడం ఈ కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చుతోంది. ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా మొక్కలు నాటి పచ్చదనం ప్రాధాన్య తను ప్రజలకు తెలియజేయనున్నారు. ఇప్పటికే ఏర్పాట్లకు సంబంధించి అధికారులు పూర్తిస్థాయి కార్యాచరణలో నిమగ్నమయ్యారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు స్థానిక పరిపాలనా యంత్రాంగం, వన విభాగం కృషి చేస్తున్నారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, రైతులు, గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొననున్నారు. గతంలోనూ 2017లో అనంతవరం నర్సరీలో జరిగిన పర్యావరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న సంగతి విదితమే. ఈసారి పవన్ కళ్యాణ్ సహా నూతన ప్రభుత్వ నాయకులిద్దరూ పాల్గొననున్న నేపథ్యంలో ఈ వేడుకలపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. అధికారులు ప్రజలను ఎక్కువ సంఖ్యలో హాజరై పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరుతున్నారు. పచ్చదనం పరిరక్షణలో భాగస్వాములై భవిష్యత్ తరాల కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రేపు ప్రతిష్ఠా మహోత్సవం

విశాలాంధ్ర-యడ్లపాడు : మండలంలోని జగ్గాపురం గ్రామంలో ఈ నెల 5వ తేదీన శ్రీ సిద్ధి గణపతిస్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి, శీతలాంబ (బొడ్డురాయి) అమ్మవార్ల ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించనున్నారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, తదితర పూజాది కార్యక్రమాలతో ప్రతిష్ఠా మహోత్సవ సంబరం వేడోక్తంగా మంగళవారం ప్రారంభించారు. గ్రామస్తుల సమిష్టి సహకారంతో కోటి రూపాయల పైబడిన వ్యయంతో నిర్మించనున్న ఈ కార్యక్రమంలో నిత్యార్చన, కైలాస మండపారాధన, గ్రామ బలిహారణల వంటి ఆధ్యాత్మిక క్రతువులతో గురువారం ఉదయం 8 గంటల 49 నిమిషములకు ప్రతిష్ఠా కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నారు. మూడు రోజులు గ్రామంలో అన్న ప్రసాద వితరణ చేపట్టారు. భగవద్గీత పారాయణం, ప్రవచనాలు, కోలాటాలు, భక్తిపాటలు, డాండియా వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సిద్ధమయ్యారు.

యోగా కార్యక్రమానికి తరలిరండి

విశాలాంధ్ర-దుర్గి: ఆరోగ్య వంత మైన జీవితం కోసం యోగ ఎంతో అవసరం అని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం యోగాసనాలు చేయాలని యంపిడిఓ శివ ప్రసాద్ తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 4వ తేదీన ప్రముఖ పర్యాటక కేంద్ర మైన నాగార్జున సాగర్ లో జరిగే సామూహిక యోగ కార్యక్రమంనకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు ఎంపిడిఓ శివప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం నకు మండల ప్రజలంతా విరివిగా పాల్గొని విజవంతం చేయాలని కోరారు.

జగన్ శాంతికాముకుడిలా మాట్లాడటం సిగ్గు చేటు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి తెనాలి పర్యటనలో భాగంగా పరామర్శ పేరుతో ఆయన ఏదో శాంతికాముకుడు అనే విధంగా మాట్లాడటం చూస్తే న్యాయవ్యవస్థ సిగ్గుపడుతుందని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ధూళిపాళ్ళ నరేంద్ర మాట్లాడుతూ కేసులు ఉంటే కొడతారా అని జగన్మోహన్ రెడ్డి మాట్లాడటం చూస్తే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి నీతి వ్యాఖ్యలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గత జగన్ రెడ్డి పాలనలో వైసిపి ఎంపీగా ఉన్న రఘురామకృష్ణంరాజును సీఐడీ పోలీసులు విచారణ పేరుతో చేసిన అరాచకం గుర్తులేదా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి తెనాలి పర్యటనలో భాగంగా పోలీస్ వాహనంపైకి ఎక్కి వైసీపీ కార్యకర్తలు హల్చల్ చేయడం చూస్తే నిజంగానే వైసీపీ అరాచకం పరాకాష్టకు చేరిందనడంలో సందేహం లేదన్నారు. జాన్ విక్టర్ అనే సంఘ విద్రోహ శక్తిపై 21కేసులు నమోదు అయ్యాయి అలాంటి వారిని మహాత్మాగాంధీ వారసుల మాదిరిగా పరామర్శకు జగన్మోహన్ రెడ్డి రావడం సిగ్గుపడాల్సి వస్తుందన్నారు. తెనాలి ఘటనలో దెబ్బతిన్న పోలీసు కుటుంబాలను పరామర్శించనందుకు జగన్మోహన్ రెడ్డి క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల కోటేశ్వరరావు, దాసరి రాజామాస్టారు తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి టి.శ్రీలత హెచ్చరించారు. పట్టణంలోని విత్తన దుకాణాలతో పాటు, ట్రాన్స్‌పోర్టు కార్యాలయాలలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. విత్తనాలకు సంబంధించి వివరాలు ఎక్కడ నుంచి సరఫరా అవుతున్నాయి వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తగు రశీదులు లేకుండా రైతులు విత్తనాలు కొనుగోలు చేయరాదని సూచించారు. లైసెన్స్ ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని వెల్లడించారు. ఎవరైనా అధిక ధరలకు విత్తనాలు విక్రయించినా, రశీదులు ఇచ్చేందుకు నిరాకరించినా 8331056944 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు కృష్ణాజిల్లాలో
దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు
విలేకరులు కావలెను

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న అభ్యర్థులు అర్హులు

పనిచేయవలసిన మండలాలు :
మచిలీపట్నం టౌన్, బాపులపాడు, కోడూరు, గూడూరు, నాగాయలంక, నందివాడ, తోట్లవల్లూరు, ఉంగుటూరు, హనుమాన్ జంక్షన్

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ : 8074662146, 9490338489

గమనిక : ఆయా ప్రదేశాలల్లో స్థానికులై ఉండాలి

విశాలాంధ్ర జిల్లా కార్యాలయం
ఈడేపల్లి, ఆంజనేయస్వామి గుడి ఎదుట, మచిలీపట్నం

జేఈఈలో వేదాంతు విద్యార్థి దక్షకి జాతీయస్థాయి 15 ర్యాంకు

విశాలాంధ్ర-విజయవాడ- భారత దేశంలో ఉన్న జె ఈ ఈ తయారీ ప్లాట్ఫామ్‌లలో అగ్ర హామీగా ఉన్న వేదాంతు విద్యాసంస్థ తాజాగా విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 లో ఫలితాల్లో ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా వేదాంతు సహ వ్యవస్థాపకులు %ంద% విద్యావేత్తల అధిపతి ఆనంద్ ప్రకాష్, వంశీకృష్ణ మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో బెంగుళూరు కి చెందిన వేదాంతు విద్యార్థి దక్ష్ తయలియా ఇండియా మొత్తం లో 15 ర్యాంక్ ని సాధించారని చెప్పారు. గణితం లో 120 మార్కులు స్కోర్ చేసి కర్ణాటకా రాష్ట్రం లో మొదటి ర్యాంక్ తో నిలిచాతన్నారు. వేదాంతు యొక్క 3 సంవత్స రాల లాంగ్ టర్మ్ బ్యాచ్ కి చెందిన విద్యార్థి దక్ష్ తో పాటూ గోరఖ్పూర్ నుంచి వచ్చిన ప్రఖర్ సింగ్ కూడా ఆల్ ఇండియా స్థాయిలో 92 వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. వీరు మాత్రమే కాకుండా జేఈఈ లో వేదాంతు విద్యార్థులు 8 మంది టాప్ 100లో, 20 మంది టాప్ 500లో, 83 మంది టాప్ 5,000లో స్థానం సంపాదించారన్నారు. ఆన్లైన్, ఆఫ్ లైన్ విధానంలో వేదాంతు విద్యార్థులు మంచి ప్రతిభ చూపారన్నారు. వేదాంతు దాని ఆఫ్లైన్ లెర్నింగ్ సెంటర్(వీఎల్ సీ)లను ఇండియా అంతటా విస్తరించింద న్నారు. ఈ కేంద్రాలు మంచి చదువు ని, నిర్మాణాత్మక కార్యక్రమాలు, సాంకేతికతతో కూడిన వాతావరణంలో లోతైన మార్గదర్శకత్వం ఎల్ వాటి ప్రధాన భాగంలో అత్యధిక వ్యక్తిగత శ్రద్ధ, వారి మొదటి పూర్తి విద్యా కార్యక్రమాల్లో అద్భుతమైన ఫలితాలను అందిస్తున్నాయన్నారు.

ట్రాపికల్ కలెక్షన్‌ను విడుదల చేసిన మాక్స్ ఫ్యాషన్

విశాలాంధ్ర-విజయవాడ- అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు కలిగిన సంస్థ డిస్నీ యొక్క లిలో %ంద% స్టిచ్ షో రిలీజ్ కు ముందు మాక్స్ ఫ్యాషన్ యొక్క లేటెస్ట్ కలెక్షన్ ను పిల్లలు, టీన్స్ %ంద% యువత కోసం ఆవిష్కరించిందని డిస్నీ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఇండియా డైరెక్టర్ ప్రియా నిజారా, మాక్స్ ఫ్యాషన్ డిప్యూటీ సీఈఓ సుమిత్ చంద్నా చెప్పారు. ఈ ఉత్తేజకరమైన కొత్త కలెక్షన్ ట్రాపికల్ ఛార్మ్ ని మరియు ఐల్యాండ్ స్పిరిట్ ను ఆవిష్కరిస్తుందన్నారు. ఇది అభిమానులకు లేటెస్ట్ మరియు ఉల్లాసభరితమైన స్టైల్స్ ని అందిస్తుందన్నారు. ట్రెండీ మరియు అందరూ చాలా హ్యాపీగా యాక్సెస్ చేయగల దుస్తులకు ప్రసిద్ధి చెందింది ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మాక్స్ ఫ్యాషన్ మాక్స్ యొక్క ఉత్సాహభరితమైన కలెక్షన్ ఇది అన్నారు. మే 24న ముంబయిలోని మెగుమిలో జరిగిన ఉత్సాహభరితమైన ప్రదర్శనలో మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పేరెంటింగ్ ఇన్ఫ్లుయెన్సర్లు మరియు వారి పిల్లలతో ఒక సరదా ఫ్యాషన్ వాక్ జరిగిందన్నారు. ఇది స్టోరీ యొక్క ఐలాండ్ స్పిరిట్ కు ప్రాణం పోసిందని, నటి బిపాషా బసు షో స్టాపర్‌గా షోను అలంకరించారన్నారు. ఉత్సాహభరితమైన ప్రింట్లు మరియు నారింజ, బ్రీజీ బ్లూస్, రిఫ్రెషింగ్ గ్రీన్స్ మరియు కలలు కనే పాస్టెల్ ప్రకాశవంతమైన వేసవి పాలెట్‌ను కలిగి ఉందన్నారు. దాదాపు ఒక దశాబ్దం క్రితం మొదటి డిస్నీ-థీమ్ డ్ కలెక్షన్ ను ప్రారంభించామని, ఎల్లప్పుడూ డిస్నీ యొక్క టైంలెస్ కథల నుండి ప్రేరణ పొందుతాము" అని అన్నారు ఆయన మాట్లాడుతూ... "క్లాసికల్ నుండి ప్రేరణ పొందడం ఎల్లప్పుడూ మా యువ వినియోగదారులతో కనెక్ట్ అవ్వడానికి సహాయపడుతుందన్నారు. మా తాజా 'లిలో %ంద% స్టిచ్'-థీమ్డ్ కలెక్షన్ డిస్నీతో మా బలమైన సృజనాత్మక సహకారానికి నిదర్శనంగా నిలుస్తుంది." అని అన్నారు.

శ్రీ షిరిడి సాయినాథ్ ఆలయంలో ఘనంగా 24వ వార్షికోత్సవాలు

విశాలాంధ్ర-నందిగామ :- స్థానిక చెరువు బజార్ సాయి నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా మందిర 24 వార్షికోత్సవ సందర్భంగా పలు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు మంగళవారం నిర్వహించారు ఆలయ ధర్మకర్త కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ కాకడ హారతి గణపతి పూజ అఖండ ప్రతిష్ఠాపన మండపారాధన, పంచామృత అభిషేకాలు సామూహిక అభిషేకాలు, వేదమంత్రోచ్ఛారణ నడుమ గణపతి నవగ్రహ చండీ సహిత రుద్రహోమాది క్రతువులు వేదోక్తంగా జరిగాయి మంగళవారం సాయంత్రం షిరిడి సాయినాథ్ నామస్మరణ నడుమ పల్లకి సేవ, గ్రామోత్సవం ఘనంగా జరిగింది...

జెఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో

ఆకాశ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జె ఈ ఈ అడ్వాన్స్ 2025 ఫలితాలలో ఆకాశ్ విజయవాడ బ్రాంచ్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ అసిస్టెంట్ డైరెక్టర్ సి హెచ్ వి.ఎస్ నరేష్ అన్నారు. జె ఈ ఈ అడ్వాన్స్ లో జాతీయ స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ మంగళవారం. బెంజ్ సర్కిల్ వద్ద గల ఆకాష్ విద్యా సంస్థల వద్ద జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ జె ఈ ఈ ఫలితాలలో విజయవాడ బ్రాంచ్ విద్యార్థి యేరువ మధుసూదనరావు, ఆలిండియా 1720 ర్యాంకు సాధించారని అన్నారు. మరో విద్యార్థి ఉజ్వల్ బాపన్న దొర కు 5093 ర్యాంకు, నిదేశ్ యామినేని 6341 ర్యాంకు, సాధించినట్లు తెలిపారు. అలాగే సూర్య లోకేష్ కల్లూరి, వి.ఆశ్రిత, సాగి రజిత, దేవనబోయిన స్వాతి, నితీష్ రామ్ సుంకర, జాతీయ స్థాయి ర్యాంకులు సాధించారని అన్నారు. ఆకాశ్ విద్యా సంస్థలు అందిస్తున్న కరికులం, అధ్యాపకుల బోధన వల్లనే చక్కటి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఐ ఐ టి లో ర్యాంకు సాధించేవిధంగా తమ సంస్థ ప్రత్యేకంగా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. విజయవాడ. శాఖ నుండి 23 మంది విద్యార్థులకు పైగా ఐ ఐఐ టి లో సీటు సాధించారని అన్నారు. ఆకాశ్ విద్యా సంస్థలు అందిస్తున్న విద్యా విధానం వల్లనే అన్ని ఫలితాలలో మంచి మార్కులు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా, గుంటూరు క్లస్టర్ హెడ్ మహేంద్ర విద్యార్థులు, వారి తల్లి దారులు, పలువురు పాల్గొన్నారు.

'ఇండియాఎడ్'ను ప్రారంభించిన ఆక్సిలో ఫిన్సర్వ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో విద్యపై దృష్టి సారించిన ఎన్.బి.ఎఫ్.సి ఆక్సిలో ఫిన్సర్వ్.. వడ్డీ లేని పాఠశాల, ట్యూషన్ ఫీజు ఫైనాన్సింగ్ సొల్యూషన్ అయిన 'ఇండియాఎడ్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశంలో విద్యకు నిధులు అందించే విధానాన్ని పునర్నిర్వచించటానికి రూపొందించబడిన ఇండియాఎడ్, విద్యార్థులు, విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను పరిష్కరిస్తుంది. "సంస్థాగత భాగస్వామ్యాలతో ప్రారంభించి, అభ్యాసకులు, నిర్వాహకులు ఇద్దరికీ ప్రయోజనం చేకూర్చే రీతిలో అనుకూలీకరించిన ఫైనాన్సింగ్ పరిష్కారాలతో మేము పాఠశాలలు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లు, ఎడ్టెక్ ప్రొవైడర్లతో నేరుగా భాగస్వామ్యం చేసుకుంటున్నాము" అని ఆక్సిలో ఫిన్సర్వ్, దేశీయ రుణాల చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఆనంద్ సుబ్రమణ్యం తెలిపారు.

యోగ సాధనతో ఒత్తిడి దూరం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నిత్యం క్రమం తప్పకుండా యోగ సాధన చేయడం ద్వారా ఒత్తిడిని జయించి చదువు మీద పూర్తి శ్రద్ధ కేటాయించడం సాధ్యమవుతుందని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి కృష్ణవేణి అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో యోగ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ అనేక ఒత్తిడిల మధ్య విద్యార్థులు విద్య మీద శ్రద్ధ కేంద్రీకరించలేకపోతున్నారని, నిత్యం యోగ సాధన చేయడం ద్వారా ఒత్తిడి, అలసట నుంచి విశ్రాంతి పొందవచ్చు అని అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు మాట్లాడుతూ యోగ సాధన ద్వారా మానసిక చైతన్యం తో పాటు శారీరక చైతన్యం కూడా పెరుగుతుందన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డి హేమచంద్రరావు, యోగ శిక్షకులు గౌరీనాథ్ విద్యార్థులు చేత యోగ సాధన చేయించారు. ఎన్ఎస్ఎస్ విభాగం కన్వీనర్ డాక్టర్ కే రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ పి.ఎల్ రమేష్, డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.పవన్ కుమార్, ఎం. శాంతి బాబు, పి గౌతమీ దేవి, ఎం. సాంబశివరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వివేకానంద డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా

63 మంది యువతకు ఆఫర్ లెటర్లు

విశాలాంధ్ర-చల్లపల్లి: చల్లపల్లి శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో మంగళవారం మెగా జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుంచి 383 మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనగా, 11 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి 63 మందిని ఎంపికచేసి ఆఫర్ లెటర్లు అందచేశారు. చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గలు అతిధులుగా పాల్గొని ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఆఫర్ లెటర్లు అందచేశారు. కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్స్ పి.రమేష్బాబు, షేక్ అబ్దుల్ రహీంలు కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులకు శు భాకాంక్షలు తెలిపారు. ఆయా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నగరంలో బద్మాషులు చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : విజయవాడ నగరంలో బద్మాషులు చిత్ర యూనిట్ సందడి చేసింది. ఈనెల ఆరవ తేదీన విడుదల కానున్న తమ చిత్రాన్ని ప్రేక్షకులు తప్పక వీక్షించి విజయవంతం చేయాలని చిత్ర నటీనటులు కోరారు. మొగల్రాజపురం లోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర నటీనటులు విద్యాసాగర్ దీక్ష మాట్లాడుతూ పూర్తిస్థాయి గ్రామీణ నేపథ్యంలో పద్మశాలు చిత్రాన్ని నిర్మించాలని ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉంటుందన్నారు. దర్శకుడు శంకర్ చేకూరి నూతన నటీనటులతో ఈ చిత్రాన్ని అద్భుతంగా తీయడం జరిగిందని తెలిపారు. ఈనెల ఆరవ తేదీన ఈ చిత్రం విడుదల కానుందని చిన్న చిత్రాన్ని ప్రేక్షకులు తప్పక వీక్షించి విజయవంతం చేయాలని కోరారు. ఈ చిత్రానికి ప్రముఖ టెక్నీషియన్స్ పనిచేశారని ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు మనసుకు హత్తుకునే విధంగా తీయడం జరిగిందన్నారు. అనంతరం దర్శకుడు శంకర్ చేకూరి మాట్లాడుతూ బద్మాషులు చిత్రం టైటిల్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. చిత్రంలో కామెడీ ప్రేమ సన్నివేశా లు కడుపుబ్బ నవ్వించే విధంగా ఉంటాయన్నారు. నటీనటులు తనకెంతో సహకారం అందించాలని నిర్మాత కూడా ఖర్చుకు ఎక్కడా వెనకాడలేదని చెప్పారు. మీ ఆరో తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని ప్రేక్షకులు తప్పక చిత్రాన్ని వీక్షించి ఆదరించాలని కోరారు. విలేకరుల సమావేశంలో చిత్ర నటీనటులు పాల్గొన్నారు

గుడివాడలో పీఎస్‌సీఎంఆర్ కాలేజ్ కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నగరంలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో గుడివాడలో ఇంజనీరింగ్ కాలేజీలలో చేరబోయే విద్యార్థుల కోసం కౌన్సిలింగ్ సెంటర్‌ను మంగళవారం ప్రారంభించినట్లు ఆ కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కౌన్సిలింగ్ సెంటర్‌లో ఇంజనీరింగ్‌లో గల వివిధ బ్రాంచ్‌లు, ఉపాధి అవకాశాలు, మార్గదర్శకాలు తదితర అంశాల సమాచారాన్ని వివరించటం జరుగుతుందని పేర్కొన్నారు. గుడివాడ పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గౌరీశంకర పురంలో, యూనియన్ బ్యాంక్ ఎదురుగా ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ సెంటర్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ విభాగంలో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్‌లతో పాటుగా ప్రస్తుతం అడ్వాన్స్‌డ్ కోర్సులైన డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్అండ్ మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటివి ప్రపంచాన్ని శాసిస్తున్నాయని ప్రతి విద్యార్థి చక్కటి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణ కుమార్, ప్రముఖ సీఏలు ఏ రంగ రమేష్ గారు, శ్యామల రైస్ మిల్స్ అధినేత గొడవర్తి శివరామకృష్ణ, కేడీసీసీ బ్యాంక్ ఏజీఎం మాటూరి శ్రీనివాస్, అమ్మ కన్‌స్ట్రక్షన్స్ అధినేత మాటూరి రంగనాథ్, విభాగాధిపతులు డాక్టర్ రంగారావు, డాక్టర్ షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.